



తెనాలి : కొలకలూరులో నిర్మించిన 60 మీటర్ల మ్యాజిక్ డ్రెయిన్

వాహన మిత్ర.. నత్తనడక

- నిర్దేశించిన గడువుకు పూర్తి కాని ఈ-కేవైసీ
- ఉమ్మడి జిల్లాలో 8333 మంది పెండింగ్
- టెలీ కాన్ఫరెన్స్ పెట్టి సమీక్ష చేసినా చలనం లేదు



తాడికొండ : పొన్నెకల్లులో వాహన మిత్ర ఈ-కేవైసీ కోసం స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్న డిప్యూటీ సీఈఓ చొప్పర కృష్ణ

దసరా నాటికి ఆటో డ్రైవర్లకు ఒక్కొక్కరికి రూ. 15 వేలు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించినా కింద స్థాయి సిబ్బందిలో పెద్దగా చలనం కనిపించడం లేదు. పెద్దగా కష్ట పడకుండా పాత జాబితా ప్రకారమే అర్హులైన వారితో ఈ-కేవైసీ పూర్తి చేయించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఆ పని చేయడానికి కూడా క్షేత్ర స్థాయిలో అధికారులు అలసత్వం ప్రదర్శిస్తున్నారు. అదేమంటే మీటింగ్‌లు, ట్రైనింగ్‌లు అని చెబుతున్నారు. ఫలితం గా ఉమ్మడి గుంటూరు జిల్లాలో వాహన మిత్ర లబ్ధిదారుల ఈ-కేవైసీ భారీ గానే పెండింగ్‌లో ఉంది. సెప్టెంబరు 19 నాటికి ఈ-కేవైసీ సంపూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించినప్పటికీ కేవలం 60 శాతం మాత్రమే అయినట్లు లెక్కలు చెబుతున్నాయి.

(గుంటూరు సిటీ, ఆంధ్రజ్యోతి)

గుంటూరు జిల్లాలో వాహన మిత్ర కింద లబ్ధి పొందేందుకు 10146 మంది ఉన్నట్లు గుర్తించారు. వారిలో 6065 మంది ఈ-కేవైసీ పూర్తి అయ్యింది. ఇంకా 4024 మంది పెండింగ్‌లో ఉన్నారు. వాళ్లని కూడా కార్యాలయానికి పిలిపించి ఈ-కేవైసీ పూర్తి చేయించాలని జిల్లా అధికారులు ఆదేశించారు. అయినా గురు, శుక్రవారాల్లో కొన్ని మండలాల్లో కేవలం ఒకటీ, రెండు ఈ-కేవైసీ మాత్రమే పూర్తి చేశారు. ఈ పరిస్థితి పై సీరియస్ అయిన జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ చొప్పర కృష్ణ ఈ-కేవైసీ పూర్తి చేయించేందుకు గ్రామాల్లో పర్యటించారు. పల్నాడు జిల్లాలో మొత్తం 6834 మంది అర్హులైన వారుండగా, 4385 మందికి ఈ-కేవైసీ పూర్తి అయ్యింది. అక్కడ ఇంకా 2421 మంది ఈ-కేవైసీ పెండింగ్ లో ఉంది. బాపట్ల జిల్లా లో 5744 మంది వాహన మిత్ర కు అర్హులైన వారుండగా 3816 మంది ఈ-కేవైసీ పూర్తి అయ్యింది. అక్కడ 1888 మంది ఈ-కేవైసీ చేయించాల్సి ఉంది. వీళ్ల కాక గుంటూరు జిల్లాలో కొత్తగా అర్హులైన వారు 2156 మంది, పల్నాడులో 1444 మంది, బాపట్ల జిల్లాలో 984 మంది ఉన్నారు. వారిలో కూడా ఇంకా చాలా మంది ఈ - కేవైసీ పెండింగ్ లో ఉన్నట్లు తెలుస్తుంది.

ఈ-కేవైసీ కాకపోతే...

వాహన మిత్ర లబ్ధిదారులకు ప్రభుత్వం రూ. 15 వేలు చెల్లించనుంది. ప్రతి ఏడాది దసరా నాటికి ఈ చెల్లింపులు చేస్తామని సీఎం చంద్రబాబు స్వయంగా ప్రకటించారు .ప్రభుత్వం నిధులు జమ చేయాలంటే ఖచ్చితంగా ఈ-కేవైసీ పూర్తి చేసి ఉండాలి. ఎవరికైతే ఈ-కేవైసీ పూర్తి కాదో వారికి నిధులు జమ కావటం ఆలస్యం అవుతుంది. అటువంటి పరిస్థితిలో కొందరికి నిధులు జమ అయ్యి.. కొందరికి కాకపోతే ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చే అవకాశం ఉంటుంది. ఇదే విషయం గురించి జిల్లా అధికారులు పదే పదే చెబుతున్నా కింద స్థాయి సిబ్బందిలో మాత్రం పెద్దగా చలనం కనిపించడం లేదు.



6లో..

బీచ్ రిసార్ట్స్‌కు భలే గిరాకి!

ఏడాది పొడువున బుకింగ్‌లే హైదరాబాద్ వాసులే అత్యధికం

మురుగుతో.. మ్యాజిక్

పర్యావరణ హితం.. ఖర్చు తక్కువ

సాంప్రదాయ కాంక్రీట్ డ్రెయిన్‌కు ప్రత్యామ్నాయంగా తక్కువ ఖర్చుతో పర్యావరణహితంగా మ్యాజిక్ డ్రెయిన్లు దోహదపడనున్నాయి. కాంక్రీట్ డ్రెయిన్ నిర్మాణానికి 100 మీటర్లకు రూ.4 లక్షలు వ్యయం అవుతుంది. అదే మ్యాజిక్ డ్రెయిన్ నిర్మాణం 100 మీటర్లకు రూ.90,000 వ్యయం కానున్నది. పైగా నిర్వహణ ఖర్చు ఉండదు. వ్యర్థ జలాలు భూగర్భంలోకి ఇంకడంతో పాటు కాలుష్యాన్ని తగ్గిస్తుంది.

వానొస్తే వరద.. బురద. ఆపై కాలాలతో సంబంధం లేకుండా మురుగు.. అపరిశుభ్రత. ఆ వెంటే దోమలు.. వ్యాధులు. ఇదీ పల్లె జనాన్ని పట్టి పీడిస్తోన్న ప్రధాన సమస్య. నిర్వహణా లోపం.. నిధుల లేమి.. పట్టించుకోని అధికారులు.. ప్రజల్లో లోపించిన అవగాహనతో పల్లెలను మురుగు సమస్య వెంటాడుతోంది. డ్రెయిన్లు నిర్మించినా నిరుపయోగంగా మారి.. మురుగుతో ప్రజలు అల్లాడుతున్నారు. ఈ సమస్యకు చెక్ పెట్టేలా ప్రభుత్వం మ్యాజిక్ డ్రెయిన్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. ప్రజారోగ్యానికి ఈ డ్రెయిన్లు దోహదపడనున్నాయి. గతంలో టీడీపీ ప్రభుత్వం వాన నీటి సంరక్షణకు ఓ ఉద్యమంలా ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టినట్లుగానే ప్రస్తుతం కూటమి ప్రభుత్వం మ్యాజిక్ డ్రెయిన్ల నిర్మాణాన్ని చేపడుతోంది. మురుగు సమస్యలు తీరడంతో పాటు దోమల వ్యాప్తి నిర్మూలన తదితర బహుళ ప్రయోజనాలే లక్ష్యంగా మ్యాజిక్ డ్రెయిన్లు పల్లె ప్రజలకు మేలు చేకూర్చనున్నాయి. వ్యర్థ జలాలతో పాటు రోడ్లపై వాన నీరు నిలవకుండా వేగంగా.. సులభంగా భూమిలోకి ఇంకిపోయేలా ఈ మ్యాజిక్ డ్రెయిన్లను ప్రయోగాత్మకంగా గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల పరిధిలోని 12 గ్రామాల్లో నిర్మిస్తున్నారు. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద మూడు జిల్లాల పరిధిలో 4,345 మీటర్ల పొడవున నిర్మాణం చేపట్టారు.

ఇక మురుగు మాయం

- పల్లెల్లో మ్యాజిక్ డ్రెయిన్ల నిర్మాణం
- దోమలు, పారిశుధ్య సమస్యలకు చెక్
- తొలిదశలో 12 గ్రామాల్లో 4,345 మీటర్లు

(గుంటూరు, ఆంధ్రజ్యోతి)

గ్రామాల్లో పెద్దఎత్తున సిమెంట్ రోడ్లు నిర్మించారు కానీ చాలా చోట్ల మురుగు కాల్వలు నిర్మించలేదు. దీంతో ఎక్కడికక్కడ మురుగు నీరు రహదారుల్లో నిలిచిపోయి ప్రజలు ఇక్కట్లు పడుతున్నారు. దోమల వ్యాప్తితో పల్లెవాసులు రోగాల భారీ పడుతున్నారు. రోజుల తరబడి రోడ్ల పై మురుగు, వ్యర్థాలతో కూడిన మురుగు నిలిచి తీవ్రమైన దుర్వాసన అపరిశుభ్రతకు పల్లెలు కేంద్రాలుగా మారుతున్నాయి. వర్షాల సమయంలో నీటి పారుదల లేక పల్లపు ప్రాంతాల్లోని ఇళ్లు కూడా మునిగిపోతున్నాయి. ఈ సమస్యలకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం వినూత్న మ్యాజిక్ డ్రెయిన్లకు శ్రీకారం చుట్టింది. గతంలో ఇంకుడు గుంతలను విస్తృతంగా నిర్మించినట్లుగానే ప్రస్తుతం మురుగు సమస్యకు చెక్ పెట్టేందుకు.. వ్యర్థ జలాలతో పాటు వాన నీటిని భూమిలోకి ఇంకేలా మ్యాజిక్ డ్రెయిన్ల నిర్మాణాన్ని పలు గ్రామాల్లో చేపడుతోంది. ఈ తరహా డ్రెయిన్లతో ప్రభుత్వానికి నిధుల ఆదాతో పాటు భూగర్భ జలాలు పెరుగుదల, పారిశుధ్య నిర్వహణ భారం తగ్గనున్నది. ఇప్పటికే పలు ప్రాంతాల్లో నిర్మించిన మ్యాజిక్ డ్రెయిన్ల ఫలితాలు ఆశాజనకంగా కనిపించాయి. దీంతో ఈ తరహా డ్రెయిన్లను అన్ని గ్రామాలకు విస్తరించాలని ప్రభుత్వం సంకల్పించింది. ఇళ్లలో నుంచి వచ్చే మురుగు, వర్షపు నీరు మ్యాజిక్ డ్రెయిన్‌లోకి చేరిన తర్వాత వడపోత అనంతరం భూమిలోకి ఇంకుతుంది. తద్వారా భూగర్భజలాలు కూడా వృద్ధి చెందనున్నాయి. పైలెట్ ప్రాజెక్టు కింద మూడు జిల్లాల్లోని 12 గ్రామాల్లో జిల్లా నీటి (మిగతా 6వ పేజీలో)



అద్దంకి మండలం విప్పర్లవారిపాలెంలో నిర్మిస్తున్న మ్యాజిక్ డ్రెయిన్



మాట్లాడుతున్న డీసీఎంఎస్ చైర్మన్ వడ్రాణం, వేదికపై మక్కెన

యూరియాపై ఆందోళనొద్దు

రైతులకు కావాల్సినంత అందిస్తాం ● డీసీఎంఎస్ చైర్మన్ వడ్రాణం

గుంటూరు, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయాభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతుందని, రైతులు యూరియా కోసం ఆందోళన చెందాల్సిన అవసరం లేదని డీసీఎమ్ఎస్ చైర్మన్ వడ్రాణం హరిబాబు నాయుడు తెలిపారు. గుంటూరులోని డీసీఎంఎస్ కార్యాలయంలో శుక్రవారం మహాజనసభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు కావాల్సినంత యూరియాను అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఇప్పటికే రైతుల అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామన్నారు. మార్కెటింగ్ సొసైటీలను బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం జిల్లాల వారీగా ప్రత్యేక మానిటరింగ్ కమిటీలు ఏర్పాటు చేసి, ఎరువులు, విత్తనాలు సమయానికి అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. సాగు వ్యయం తగ్గించి ఆదాయం పెంచి రైతు కుటుంబాలు సంతోషంగా ఉండేలా చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు మాట్లాడుతూ సొసైటీ అధ్యక్షులు సహకార బ్యాంకు సిబ్బందితో సమన్వయం చేసుకోవాలన్నారు. ప్రతిపక్షాల దుష్ప్రచారాలను నమ్మవద్దన్నారు. డీసీఎంఎస్ బిజినెస్ మేనేజర్ హరిగోపాలం, సుబ్బారెడ్డి, లక్ష్మీనారాయణ, శ్రీనివాసరావు తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

సీఎం కోసం సర్వం సిద్ధం

◆ నేడు మాచర్లలో చంద్రబాబు పర్యటన ◆ స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలకు ఏర్పాట్లు పూర్తి

మాచర్ల, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాచర్ల పట్టణంలో పర్యటించనున్నారు. ముఖ్యమంత్రి పర్యటనకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. కలెక్టర్ కృతికాశుక్లా, ఎస్పీ కృష్ణారావు ఉదయం నుంచి సీఎం పర్యటించనున్న ప్రాంతాలను పరిశీలించారు. హెలికాప్టర్ ట్రయిల్ రన్ నిర్వహించారు. బంగ్లా గ్రౌండ్‌లో బహిరంగ సభా వేదిక ఏర్పాట్లను ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి శుక్రవారం పరిశీలించారు. కార్యకర్తల సమావేశానికి ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదిక పనులను కూడా పూర్తి చేయించారు. సెయింట్ ఆన్స్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌ను స్పెషల్ పార్టీ పోలీసులు ఆధీనంలోకి తీసుకున్నారు. 1132 మంది పోలీసులతో సీఎం పర్యటనకు అధికారులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.



కలెక్టర్, ఎస్పీలతో చర్చిస్తున్న ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి



● హెలిప్యాడ్ ప్రాంతాన్ని తనిఖీ చేస్తున్న అధికారులు

పర్యటన ఇలా..

మాచర్లలో సీఎం చంద్రబాబు పర్యటన షెడ్యూల్‌ను అధికారులు శుక్రవారం ప్రకటించారు. శనివారం ఉదయం 10:30 గంటలకు మాచర్ల - సాగర్ రోడ్డులోని సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం వద్దకు తాడేపల్లి నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో చేరుకుంటారు. 10:45 నుంచి 11:05 వరకు 23వ వార్డు యాదవబజారులో జరిగే స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొంటారు. 11:10 నుంచి 11:28 గంటల వరకు ఆర్టీసీ గ్యారేజీ వద్ద సఫాయి కార్మికులు, వైద్య సిబ్బందితో మాటామంతి కార్యక్రమంలో పాల్గొంటారు. అక్కడే స్వచ్ఛతా రథాలను ప్రారంభిస్తారు. 11:30 నుంచి మధ్యాహ్నం 1:30 వరకు ప్రజావేదిక వద్ద ఉన్న స్టాల్స్‌ను సందర్శించి ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారు. భోజన విరామం తర్వాత 3:35 వరకు ఆటోనగర్ సమీపం లో కార్యకర్తల సమావేశంలో పాల్గొంటారు. 3:40 నుంచి సాయంత్రం 4 వరకు యాదవబజారులో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొంటారు. 4:10 గంటలకు తిరిగి హెలి కాప్టర్‌లో ఉండవల్లికి వెళ్తారని అధికారులు తెలిపారు.



సిద్ధమవుతున్న సభా వేదిక

కలుషిత నీటి బాధ్యత అధికారులదే

సరఫరా పర్యవేక్షణకు ఆరు బృందాల ఏర్పాటు

గుంటూరు కార్పొరేషన్, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): నగరంలో కలుషిత నీరు సరఫరా జరిగితే అందుకు అధికారులే బాధ్యత వహించాలని జీఎంసీ కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. నగర పాలకసంస్థ ఇంజనీరింగ్, ప్రజారోగ్య అధికారులతో శుక్రవారం క్యాంప్ కార్యాలయం నుంచి కమిషనర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాలు, దోమల వ్యాప్తి, ప్రబలుతున్న వ్యాధుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కాచి చల్లార్చిన నీటిని తాగాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ఏఎన్ఎంల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లా వైద్యఆరోగ్య శాఖ సహకారంతో ఎక్కువమంది అస్వస్థతకు గురైన ప్రాంతాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేశామన్నారు. ఎమినిటీ కార్యదర్శులు, ఏఈలు, డీఈలతో ఆరు బృందాలను ఏర్పాటు చేశామన్నారు. వారి ద్వారా పైప్‌లైన్లు, పబ్లిక్ ట్యాప్‌లను తనిఖీ చేయాలని, నీటి సరఫరా సమయంలో క్లోరిన్ శ్యాంపిల్స్ సేకరిస్తున్నట్లు తెలిపారు. రిజర్వాయర్లను శుభ్రం చేయడం, పైప్‌లైన్ల లీకుల నివారణ, డ్రెయిన్లలోని పైప్ లైన్లను మార్చాలన్నారు. టెయిల్ ఎండ్ పాయింట్ల వద్ద క్లోరిన్ చెక్ చేయాలన్నారు. అవసరమైన ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలన్నారు. కాల్ సెంటర్‌కి అందే నీటి కలుషిత ఫిర్యాదులపై యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని ఎస్ఈని ఆదేశించారు. ప్రత్యేక పారిశుధ్య, త్రాగునీటి సరఫరా పనులను డీసీ, ఏసీలు పరిశీలించాలన్నారు. కేటాయించిన విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నాణ్యతా లోపమే.. లీకేజీకి కారణం

● రైల్వేస్టేషన్ సబ్‌వే ఆకస్మిక తనిఖీలో గుర్తించిన కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని

● ఇది వరకే తాను రైల్వే మంత్రి, విజిలెన్స్‌కు లేఖలు రాశానని స్పష్టీకరణ ● కాంట్రాక్టర్లతో మాట్లాడాలని డీఆర్ఎంకు ఆదేశం

గుంటూరు, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): గుంటూరు రైల్వే స్టేషన్‌లోని సబ్‌వేలోకి వరద నీరు లీకేజీ కావడానికి ప్రధాన కారణం నాణ్యత లోపంతో జరిగిన పనులేనని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం ఆయన రైల్వేస్టేషన్‌లో డీఆర్ఎం సుదేష్ణ సేన్, ఇంజనీరింగ్ అధికారులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. వర్షం నీరు లీకేజీ కారణంగా రైల్వేస్టేషన్ సబ్‌వేని రైల్వే శాఖ మూసేసి వారంలో మరమ్మతులు చేసి తిరిగి వినియోగంలోకి తీసుకొస్తామని ప్రకటించింది. ఈ నేపథ్యంలో సమస్యని తెలుసుకొనేందుకు కేంద్ర మంత్రి పెమ్మసాని రైల్వేస్టేషన్‌ని సందర్శించారు. ఏడో నంబరు ప్లాట్‌ఫాం వద్ద పనులు నాణ్యత లోపంగా జరగడం వల్ల అక్కడి నుంచే ఎక్కువగా వర్షం నీరు సబ్‌వేలోకి వచ్చి చేరుతుండటాన్ని గమనించారు. అలానే మరికొన్ని చోట్ల నీటి చెమ్మ కిందికి దిగింది. సబ్‌వేలోకి ఏర్పాటు చేసిన మెట్లు కూడా అధ్వాన్నంగా ఉన్నాయి. వాటిపై నడిస్తే కిందికి జారి పడటం ఖాయంగా ఉండటంతో మంత్రి పెమ్మసాని ఒకింత అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ రైల్వేస్టేషన్లు కూడా ఎయిర్ పోర్టులు మాదిరిగా అద్భుతంగా తీర్చిదిద్దాలని అమృత్ భారత్ స్కీం కింద ఒక్కో స్టేషన్‌కు రూ. 50 కోట్ల నుంచి రూ.100 కోట్లు ఇస్తున్నారని పెమ్మ సాని పేర్కొన్నారు. పనులు నాణ్యతగా కాంట్రాక్టర్లతో అధికారులు చేయించాల్సింది పోయి ఉదాసీనంగా వ్యవహరిస్తుండటం వలనే క్వాలిటీ లేకుండా జరుగుతున్నా యన్నారు. ఈ మధ్యన నిర్మించిన ఏడో నంబరు ప్లాట్ ఫాం నుంచి లీకు రావడం శోచనీయ మన్నారు. మునిసిపల్ కార్పొరేషన్ డ్రెయినేజీ బ్లాక్ కావడం, అనూ హ్యంగా వర్షం కురవడం కారణాలుగా రైల్వే అధికా రులు చెబుతున్నారని పేర్కొ న్నారు. ఈ పనులు పర్యవేక్షి ంచిన అధికారులు రిటైర్డ్ అయ్యారని, కాంట్రాక్టర్లు ఎక్కడి నుంచో వచ్చి చేశారన్నారు. వీటిపై తాను గతంలోనే రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్, విజిలెన్స్‌కు లేఖలు రాశానని గుర్తుచేశారు. ఎవరైతే పనులు చేశారో ఆ కాంట్రాక్టర్లను పిలిపించి అన్నింటిని సరి చేయించాలని మంత్రి పెమ్మసాని ఆదేశించారు. లేకుంటే వారిపై చర్యలు చేపట్టాలన్నా రు. నాణ్యత లేని పనులను తాము ఎట్టి పరిస్థితుల్లో సహించ బోమని స్పష్టం చేశారు. కాంట్రాక్టర్లు, అధికారులు క్వాలిటీ వర్కులు చేయకపోతే బాధ్యులవుతారన్న విషయం గుర్తు పెట్టుకోవాలన్నారు. ఈ తనిఖీలలో నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, ఏపీఐడీసీ చైర్మన్ డేగల ప్రభాకర్, అర్బన్ బ్యాంకు చైర్మన్ బోన బోయిన శ్రీనివాస యాదవ్, టీడీపీ నాయకులు తాళ్ల వెంకటేష్ యాదవ్, ముత్తినేని రాజేష్, డిప్యూటీమేయర్ షేక్ సజీల, జనసేన నాయకుడు గాదె వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



సమస్యను మంత్రి పెమ్మసానికి వివరిస్తున్న అధికారులు

డ్రోన్‌తో పేకాట శిబిరంపై దాడి

12 మంది అరెస్టు.. 1,62,450 నగదు సీజ్

తెనాలి క్రైం, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): డ్రోన్ సాయంతో మండలంలోని సంగంజాగర్లమూడి కొమ్మమూరు కాల్వ, రైల్వే ట్రాక్ సమీపంలోని ముళ్లపొదల మాటున పేకాట శిబిరాన్ని గుర్తించిన రూరల్ పోలీసులు శుక్రవారం దాడి చేశారు. ఎస్ఐ ఆనంద్ సిబ్బందితో ఆ ప్రాంతంలోని పేకాడుతున్న 12 మందిని అదుపులోకి తీసుకుని 1,62,450 నగదు, రెండు ద్విచక్రవాహనాలతో పాటు ఒక సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. కాగా 17మంది పేకాటలో ఉన్నట్లు గుర్తించామని అందులో దుర్గా, మరో నలుగురు పరారీలో ఉన్నారని ఎస్ఐ తెలిపారు.

రూ.10.41 లక్షల గోల్‌మాల్ .. కార్యదర్శిపై కేసు

పొన్నూరు టౌన్, సెప్టెంబరు, 19 (ఆంధ్రజ్యోతి): నిధులు దుర్వినియోగానికి సంబంధించి మండల పరిధిలోని ములుకుదురు గ్రామ పంచాయతీ కార్యదర్శిగా పనిచేసిన టీ వెంకటేశ్వరరావుపై క్రిమినల్ కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్ఐ గండుకిరణ్ శుక్రవారం తెలిపారు. చింతలపూడి, మాచవరం గ్రామాలకు ఆయన ఇన్‌చార్జి కార్యదర్శిగా వ్యవహరించారు. ఈ క్రమంలో మూడు పంచాయతీల్లో ఇంటి, నీటి పన్నులు వసూలు చేసి సొంతానికి వాడుకున్నట్లు వచ్చిన ఫిర్యాదులపై పంచాయతీ అధికారులు విచారణ చేపట్టారు. చింతలపూడిలో రూ.3,66,908, మాచవరంలో రూ.5,97,509, ములుకుదురులో రూ.76,963 అవకతవకలు జరిగినట్లు అధికారులు గతంలో తేల్చారు. మే 6న కలెక్టరుకు నివేదిక ఇవ్వగా అదే నెల 27న అతడ్ని సస్పెండ్ చేశారు. అవతవకలకు గురైన నగదును పంచాయతీలకు జమ చేయని కారణంగా వెంకటేశ్వరరావుపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని పంచాయతీరాజ్‌శాఖ అధికారులు పోలీసులకు శుక్రవారం లిఖితపూర్వక ఫిర్యాదు అందజేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

బీచ్ రిసార్ట్స్‌కు భలే గిరాకీ!


● హరితా బీచ్ రిసార్ట్స్ కాటేజీలు

ప్రముఖ పర్యాటక కేంద్రంగా విరాజిల్లుతున్న సూర్యలంక సముద్ర తీరంలోని ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్‌మెంట్ కార్పోరేషన్‌కు సంబంధించిన హరితా బీచ్ రిసార్ట్స్‌కు నానాటికి డిమాండ్ పెరిగిపోతోంది. ఏడాది పొడువునా ఆన్‌లైన్ బుకింగ్‌లతోనే కాటేజిలు నిండి పోతున్నాయి. అందులో అత్యధిక శాతం హైదరాబాద్ వాసులే ఉంటు న్నారు. అప్పడప్పుడు మాత్రమే ఆంధ్ర ప్రాంత పర్యాటకులకు అవకాశం లభిస్తోంది. ఇక్కడ కాటేజిలు తక్కువ... డిమాండ్ ఎక్కువ.

- ఏడాది పొడువునా బుకింగ్‌లే
- హైదరాబాద్ వాసులే అత్యధికం
- కుటుంబంతో సేద తీరేందుకు వసతులు..



బాపట్ల, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి) : జిల్లా కేంద్రంలోని సూర్యలంక సముద్ర తీరంలో ఉన్న హరితా బీచ్ రిసార్ట్స్‌లో 30 ఏసీ కాటేజీలు ఉన్నాయి. వీటిల్లో 10 డీలక్స్ ఉన్నాయి. వీటికి అత్యధిక డిమాండ్ ఉంటుంది. సముద్రానికి ఎదురుగా ఉండే ఈ కాటేజీలు శుక్ర, శని ఆదివారాల్లో రూ.6 వేలు, మిగిలిన రోజులు రూ.4,500కు బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. అదే విధంగా ఏసీ స్టాండెడ్ కాటేజీలు 20 ఉన్నాయి. వీటికి శుక్ర, శని, ఆదివారాల్లో రూ.3,500, మిగిలిన రోజుల్లో రూ.2,500 చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. న్యూ స్టాండెడ్‌కాటేజీలు 3 ఉన్నాయి . శుక్ర, శని ఆదివారాల్లో రూ.4,500, మిగిలిన రోజుల్లో రూ.3,600కు వీటిని బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. ఈ కాటేజీలను ఎక్కువగా హైదరాబాద్ పరిసర ప్రాంతాల వారే ఆన్‌లైన్‌లో బుక్ చేసుకుంటారు. అప్పుడప్పుడు మాత్రమే స్థానిక, ఏపీ ప్రజలకు అవకాశం ఉంటుంది. దీనిని బట్టి కాటేజీలకు ఎంత డిమాండ్ ఉందో తెలుస్తుంది. కాటేజీల డిమాండ్‌ను బట్టి ధరల హెచ్చుతగ్గులు ఉంటాయి.


ఏసీ డైనింగ్ హాలు

దారి పొడవునా ఆహ్లాదమే..

బాపట్ల నుంచి సూర్యలంక సముద్ర తీరానికి 8 కిలోమీటర్లు ఉంటుంది. తీరానికి నాలుగు కిలోమీటర్ల వరకు రోడ్డుకు ఇరువైపులా పచ్చనిచెట్లు ఆహ్లాదాన్ని పంచుతాయి. ఇక్కడి సముద్ర తీర ప్రాంతం దినదినాభివృద్ధి చెందుతోంది. దీనికి అనుబంధంగా పర్యాటకులను ఆకట్టుకునేలా పర్యాటకశాఖ అనేక చర్యలు చేపట్టింది. రోడ్డుకు ఇరువైపులా చెట్ల నీడన పర్యాటకులు సేద తీరుతుంటారు. కార్తీకమాసంలో భక్తులు వనభోజనాలు ఇక్కడే చేస్తారు. జీడి మామిడి, జామాయిల్ తోటలు ఆహ్లాదకరంగా ఉంటాయి. కొన్ని వేల ఎకరాలలో చూడ ముచ్చటగా ఉండే ఈ తోటల మధ్య పర్యాటకులు కూర్చొని కుటుంబంతో సరదాగా గడుపుతూ.. భోజనాలు చేస్తూ ఆటపాటలతో ఆనందిస్తారు. ఈ తోటల నుంచి ప్రభుత్వానికి ఆదాయం కూడా వస్తుంది. బాపట్ల సబ్ డివిజన్ పరిధిలో 1,366 హెక్టార్లలో జీడిమామిడి తోటలు విస్తరించి ఉన్నాయి. వీటిని మరింత అభివృద్ధి చేసేందుకు అటవీశాఖాధికారులు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. అదేవిధంగా యూకలిప్టస్ తోటలు విస్తరించాయి.




ఆధునికరించిన డీలక్స్ ఏసీ స్టాండెడ్ కాటేజీలు



● సైబర్ దొంగలతో జాగ్రత్త

పర్యాటకంలో సైబర్ దొంగలతో జాగ్రత్త పడాల్సిన అవసరం ఉంది. గతంలో రెండు రాష్ట్రాల పర్యాటక ప్రదేశాలే లక్ష్యంగా మోసాలు జరిగాయి. సూర్యలంక హరితా బీచ్ రిసార్ట్స్ పేరిట సైబర్ మోసం జరిగింది. మేనేజర్ పేరిట హైదరాబాద్‌లో పనిచేస్తున్న ఓ ప్రైవేట్ ఉద్యోగి కుటుంబంతో కలిసి సెలవుల్లో సూర్యలంకలో గడపటానికి ఏర్పాట్లు చేసుకున్నారు. ఆన్‌లైన్ వెబ్ సైట్‌ను ఆశ్రయించారు. హరితా బీచ్ రిసార్ట్స్ పేరిట ఉన్న వెబ్‌సైట్‌లో కాంటాక్ట్ నంబరుకు ఫోన్ చేశారు. దీంతో మేనేజర్ తానేనంటూ సంజయ్‌గుప్తా అనే వ్యక్తి పరిచయం చేసుకొని... నగదు బదిలి చేయాల్సిన ఖాతా వివరాలు వాట్సప్ చేశాడు. ఇక్కడ బ్యాంకింగ్ సిస్టంలో ఉండే లొసుగులను ఆసరాగా చేసుకున్నారు. నకిలీ నంబర్‌తో డబ్బులు స్వాహ చేశారు. కాబట్టి పర్యాటకులు ప్రభుత్వ వైబ్‌సైట్‌నే నమ్మాల్సిన అవసరం ఉంది. హరితా రీసార్ట్స్‌కే డబ్బులు జమ చేయాల్సి ఉంటుంది. లేకుంటే మోసపోయినట్లే.


బీచ్ రిసార్ట్స్‌లోని బార్ అండ్ రెస్టారెంట్

● రిసార్ట్స్‌లో సౌకర్యాలు

సూర్యలంకలోని బీచ్ రిసార్ట్స్‌లో పర్యాటకులకు అందుబాటులో బార్ అండ్ రెస్టారెంట్ ఉంది. ఫ్యామిలితో భోజనాలు చేసేందుకు ఏసీ డైనింగ్ హాలు ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. వన భోజనాలు చేసేందుకు కాటేజిలకు ఎదురుగా ఆహ్లాదకరంగా చెట్లు పెంచారు. కాటేజిల బయట కూర్చొని తీరాన్ని వీక్షించే విధంగా ఏర్పాట్లు చేశారు. పర్యాటకులకు కావాల్సిన అన్ని రకాల సదుపాయాలు కల్పించేందుకు రిసార్ట్స్‌లు ఆధునీకరించారు.

గండాలయ సన్నిధి ఘాట్‌రోడ్డు మూత

మంగళగిరి సిటీ, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): అమావాస్య సందర్భంగా మంగళగిరి గండాలయ సన్నిధి ఘాట్ రోడ్డు ద్వార ప్రవేశాన్ని ఆదివారం తాత్కాలికంగా నిలిపివేసినట్లు ఈఓ కోగంటి సునీల్‌కుమార్ శుక్రవారం తెలిపారు.

రోగి భద్రత ఆరోగ్య సంరక్షణకు మూలస్తంభం

● ఎయిమ్స్ జాతీయ సదస్సులో కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని



మంగళగిరి సిటీ, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): వైద్య రంగంలో భద్రత అనేది రోగి ఆరోగ్య సంరక్షణకు మూల స్తంభమని కేంద్ర గ్రామీణాభివృద్ధి, సమాచార శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. ఆరోగ్య సంరక్షణ సంస్థల్లో రోగి భద్రతకు ప్రాధాన్యం.. అనే అంశంపై గుంటూరు జిల్లా మంగళగిరి ఎయిమ్స్‌లో శుక్రవారం రెండు రోజు జాతీయ స్థాయి సదస్సును పెమ్మసాని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రోగి భద్రత అనే అంశాన్ని విద్యార్థులు పాఠ్యాంశాల్లో చేర్చి అర్థమయ్యేలా బోధించాలన్నారు. మంగళగిరి ఎయిమ్స్‌కు ఇటీవలే 534 పోస్టులను కేటాయించారని, ప్రధాని మోదీకి ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర కుటుంబ, ఆరోగ్య సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆరోగ్య సేవల అదనపు డైరెక్టర్ జనరల్ డాక్టర్ సుజాత చౌదరి, డిప్యూటీ అడిషనల్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ అవినాష్ సుంథాలియా, ఎయిమ్స్ సీఈవో ప్రొఫెసర్ అహంతెం శాంతాసింగ్, ఎన్‌పీఎస్‌సీ కోఆర్డినైజింగ్ చైర్‌పర్సన్ ప్రొఫెసర్ రామమోహన్, డాక్టర్ అర్చనకుమారి, ప్రొఫెసర్ నటరాజ్, డాక్టర్ వంశీకృష్ణారెడ్డి, డాక్టర్ రమ్యజ్యోతి పాల్గొన్నారు.

90 రోజుల నైపుణ్య శిక్షణ: డీఆర్డీఏ పీడీ


శిబిరాన్ని ప్రారంభిస్తున్న పీడీ విజయలక్ష్మి

గుంటూరు, సెప్టెంబరు 19(ఆంధ్రజ్యోతి): దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్ యోజన ద్వారా స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రంలో సీడ్ యాప్ ద్వారా 90 రోజులపాటు పలు నైపుణ్య శిక్షణ అందించామని డీఆర్‌డీఏ పీడీ టీవీ విజయలక్ష్మి తెలిపారు. గుంటూరులోని స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లో శుక్రవారం ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో అర్జున ఫౌండేషన్, మార్గ్ గోరంట్ల అండ్ కంచర్ల ఫౌండేషన్ కేంద్రంలో శిక్షణ పొందుతున్న అభ్యర్థులు పాల్గొన్నారు. మొత్తం 139 మంది పాల్గొనగా వారికి వైద్య పరీక్షలు నిర్వహించారు. గుంటూరులోని వారాహి డెంటల్ కేర్ దంత పరీక్షలు, వాసన్ ఐ కేర్ కంటి పరీక్షలు, రక్త శాతం పరీక్షలు, సాధారణ చికిత్స, గైనిక్ సమస్యలకు గ్లోబల్ ఆసుపత్రి సిబ్బంది ఉచితంగా వైద్య సేవలు అందించారు. పీడీ విజయలక్ష్మి మాట్లాడుతూ యువతకు నైపుణ్యంలో శిక్షణ అందించడమే డీడీయూజీకేవై ఉద్దేశ్యమన్నారు. 90 రోజులపాటు ఉచిత శిక్షణ, భోజన వసతి కల్పించినట్లు చెప్పారు. అర్జున ఫౌండేషన్ నుంచి 68 మంది, కంచర్ల ఫౌండేషన్‌లో 33 మంది, మార్గ్ గోరంట్లలలో 31 మంది ఇప్పటి వరకూ శిక్షణ పొందారని ఆమె తెలిపారు. జేడీఎం జాగర్లమూడి రాంబాబు, అర్జున ఫౌండేషన్ ఎండీ మనోహర్, సెంటర్ ఇన్‌చార్జి ఎస్. మాధవి, కంచర్ల ఫౌండేషన్ టి. సాయికుమార్, మార్గ్ కె. వివేక్, వాసన్ ఐ కేర్ నుంచి వెంకట్రావు, వారాహి డెంటల్ కేర్ నుంచి డాక్టర్ వెంకటేశ్, గ్లోబల్ ఆసుపత్రి నుంచి వెంకటేశ్, సీడాప్ సిబ్బంది పాల్గొన్నారు.

రేపు పెదకాకానిలో రాహుకేతు పూజలు


రాహు కేతు

పెదకాకాని, సెప్టెంబర్ 19(ఆంధ్రజ్యోతి): పెదకాకాని మల్లేశ్వర స్వామి దేవస్థానంలో మహాలయ అమావాస్య ఆది వారం రాహుకేతు గ్రహ పూజ లకు ప్రత్యేక ఏర్పాట్లు చేశా మని ఆలయ ఉప కమిషనరు లీలా కుమార్ శుక్రవారం తెలిపారు. తెల్లవారుజామున 4 నుంచి సాయంత్రం 4-30గంటల వరకు రాహుకేతు పూజ టిక్కెట్లు ఆలయ ప్రధాన కౌంటరులో అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఆన్ లైన్‌లో కూడా పొందవచ్చన్నారు. ఆలయ స్థానాచార్యులు పొత్తూరి సాంబశివరావు మాట్లాడుతూ.. రాహుకేతు పూజలతో.. గ్రహ దోషాల నుంచి విముక్తి పొంది తగిన ప్రతిఫలం పొందుతారని పేర్కొన్నారు.

సినిమా హాల్‌లో భారీ చోరీ

ఫిరంగిపురం, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): ఫిరంగిపురంలోని ఈశ్వర సాయి సినిమా హాల్‌లో గురువారం రాత్రి దొంగలు భారీ చోరీకి పాల్పడ్డారు. శుక్రవారం ఉదయం హాల్‌ను శుభ్రం చేసే సిబ్బంది థియేటర్‌లోకి వెళ్లగా.. సామన్లు, పరికరాలు కన్పించకపోయే సరికి యాజమాన్యానికి ఫిర్యాదు చేశారు. యాజమాన్యం వచ్చి చూడగా రూ.1.50 లక్షలు విలువ చేసే జనరేటర్ సెట్టు, రూ.40 వేలు డైనమా బ్యాటరీ, లక్ష రూపాయలు విలువ చేసే స్టెపులేజర్లు, రూ.40వేలు విలువైన బ్యాటరీ సెట్‌లు రెండు, రూ.40 వేలు కలిగిన 25 కిలో వాట్ల చార్జర్స్ రెండు, లక్ష రూపాయలు విలువ చేసే రెండు యాంపిల్ బైర్ వైర్లు, లక్ష రూపాయలు విలువ చేసే సీపీయూ ప్రొజెక్టర్ ఒకటి దొంగిలించుకు పోయారని యాజమాన్యం పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు సినిమా హాల్‌ను పరిశీలించారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

ఉద్యోగావకాశాలు

⊸ ఉమ్మడి గుంటూరు జిల్లాలోని టాటా లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ నందు పనిచేయుటకు అడ్వైజర్లు, టీమ్ లీడర్స్ కావలెను. సంప్రదించండి. 98485 15830 AJG-248872

కావలెను

⊸ వైష్ణవి జూనియర్ కాలేజ్, స్టేషన్ రోడ్డు, తెనాలి నందు పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. MS ఆఫీస్, DTP వచ్చి ఉండవలెను. వెంటనే కాలేజీలో సంప్రదించండి సెల్ : 9290769284. AJG-248924

FUNCTION HALL

⊸తాడేపల్లి సుబ్బారాయుడుపేటసెంటర్‌లో SSSV ఫంక్షన్ A/C మండపము, ఫంక్షన్ మొత్తం ప్యాకేజి, మురుగన్ క్వాలిటీ ఫుడ్, 100 కార్స్ పార్కింగ్, అద్దె కొరకు సంప్ర:94935 02289, 99499 11302 AJB-391

జ్యోతిష్యాలయం

⊸ పండిట్ ఏస్వీ శాస్త్రి గారు 50 సంవత్సరాలుగా ఆంధ్ర కర్ణాటకలో ప్రసిద్ధి చెందినారు. విద్యా, స్త్రీ పురుష ప్రేమ, లగ్నం, సంతానం, స్త్రీ పురుష వశీకరణ, వ్యాపార, ఆర్థిక కుటుంబ సమస్యలు సంప్ర॥ 7702216858. AJO-240932

రియల్ ఎస్టేట్

⊸ గుంటూరు జిల్లాలో శ్రీ భ్రమరాంబపురం కాలనీ & జనచైతన్య ఫ్లాట్స్ & UDA అప్రూవ్డ్ ప్లాట్స్ & పొలములు. అ/కొ. స్పాట్ రిజిస్ట్రేషన్. మన్నెం లతీష్ గౌడ్. ఫోన్ : 9848986831 SJA-228

PLOT FOR SALE

⊸ గుంటూరు నుండి సత్తెనపల్లి వెళ్ళే 4 లైన్ హైవే కంటెపూడి గ్రామం, ఇళ్ళను అనుకొని వున్న వెంచర్‌లో ఓపెన్ ప్లాట్లు అమ్మకానికి కలవు. సంప్ర॥ 9866888668. AJG-248875

⊸ తూర్పు ఫేస్ గల 276 చ॥గ॥ ప్లాట్ గుంటూరు, కాకానిరోడ్డులో విజేత పేపర్ మిల్లు ఎదురు రోడ్‌లో ఇండియన్ గ్యాస్ గోడౌన్‌కి దగ్గరలో కలదు. సంప్ర॥ 91771 25874, 99636 74348. AJG-GNT1

⊸ విజయవాడ న్యూ లాంచింగ్ ఓపెన్ ఫ్లాట్స్ & విల్లాస్ గన్నవరం to పురుషోత్తపట్నం 100ft. రోడ్ ఫేసింగ్ రాంకీ టవర్స్ ఎదురుగా 10 ఎకరాల CRDA RERA 50% బ్యాంక్ లోన్. గ.21,500/- Hyma Prasad © 99596 45468 AJB-255

గోల్డ్ ఫైనాన్స్

బంగారం కొనబడును

⊸ బంగారం కొనబడును, బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు తీసుకుంటాం. (స్పాట్ క్యాష్) సంప్ర:88024 89999 AJB-235805

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనల కొరకు

ఈ క్రింది నెంబరును సంప్రదించగలరు

99854 03281

సమయం : ఉ॥ 10:00 గం॥ల నుండి సా॥ 06:00 గం॥ల వరకు (సోమవారం నుండి శనివారం వరకు)

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

సదా మీ సేవలో



అచిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతి కి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా!

గుంటూరు 1 టౌన్	- 97036 18725
గుంటూరు 2 టౌన్	- 99854 01056
తెనాలి	- 99854 11202
నరసరావుపేట	- 99854 11206
బాపట్ల	- 99663 35084
పిడుగురాళ్ళ	- 93909 05725
మంగళగిరి	- 93986 73618
అమరావతి	- 95027 86195
పొన్నూరు	- 97042 99094
రేపల్లె	- 99854 12254
చిలకలూరిపేట	- 91103 23914
వినుకొండ	- 99662 50266
మాచర్ల	- 88861 19952
సత్తెనపల్లి	- 97048 67908
ప్రత్తిపాడు	- 63004 34285

సర్క్యులేషన్ మేనేజర్ : 99854 11214

ఈ ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి చెపితే చాలు మా సిబ్బంది తక్షణం మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు. అంతేకాదు. పత్రిక పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు

ఇట్లు : బ్రాంచ్ మేనేజర్

'జ్యోతి' జీవితంలో వెలుగులు నింపిన లోకేశ్

- అంధురాలి కథనాన్ని 'ఎక్స్' లో పోస్టు చేసిన మంత్రి
- వెంటనే స్పందించిన కలెక్టర్ తమీమ్ అన్సారియా
- టిడ్కో ఇల్లు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగానికి ఆదేశాలు
- జ్యోతి కుమారుడుకి జీజీహెచ్‌లో వైద్యం

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



'ఆంధ్రజ్యోతి' కథనాన్ని 'ఎక్స్' లో పోస్టు చేసిన మంత్రి నారా లోకేశ్

గుంటూరు సిటీ, సెప్టెంబర్ 19(ఆంధ్రజ్యోతి): జీవితం లో కష్టం తప్ప సంతోషం జాడలేని అంధురాలు పాములపాటి జ్యోతి జీవితంలో మంత్రి నారా లోకేశ్ వెలుగులు నింపారు. 'పాపం..జ్యోతి' అనే శీర్షికన ఈ నెల 17 న 'ఆంధ్రజ్యోతి' జిల్లా సంచికలో ప్రచురితం అయిన కథనానికి ఆయన స్పందించారు. అదే కథనాన్ని మంత్రి లోకేష్ శుక్రవారం తన 'ఎక్స్' లో పోస్టు చేశారు. బాధితురాలికి అవసరమైన ఏర్పాట్లు చేస్తామని వెల్లడించారు. మంత్రి 'ఎక్స్' పోస్టుపై వెంటనే స్పందించిన గుంటూరు జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీయా దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారులను పాత గుంటూరులోని జ్యోతి ఇంటికి పంపించారు. అధికారుల వాహ నంలో జ్యోతిని కలక్టరేట్‌కు పిలి పించి ఐదు శాఖల ఉన్నత అధికారులతో సమా వేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో జ్యోతి అసలు ఏమి కోరుకుంటుంది అన్న దానిపై ఆరా తీశారు. తనకు ఉండటానికి ఇల్లు, కుమారుడిని చదివించుకోవటానికి ఉద్యోగం కావాలని జ్యోతి కోరింది. ఆమె కోరిన విధంగా పశు సంవర్ధక శాఖలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగం ఇవ్వాలని ఆ శాఖ ఇన్‌చార్జి జేడీ సత్యనారాయణను కలెక్టర్ ఆదేశించారు. టిడ్కో గృహ లలో ఒక ఫ్లాట్‌ను కూడా వెంటనే ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని మునిసిపల్ కమిషనర్ పులి శ్రీనివాస్‌కు సూచించారు. జ్యోతి కుమారుడు రక్షణ కుమార్‌కు ఊపిరి తిత్తుల్లో నెమ్ము ఉందని తెలుసుకున్న కలెక్టర్.. వెంటనే మెరుగైన వైద్య సేవలు అందించాలని జీజీహెచ్ సూపరింటెండెంట్ ను ఆదేశించారు. కలెక్టర్ ఏర్పాటు చేసిన సమావేశంలో మున్సిపల్ కమిషనర్ పులి శ్రీనివాస్, జిల్లా రెవెన్యూ అధికారి ఖాజావలి, దివ్యాంగుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డి.దుర్గాబాయి, పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ సత్యనారాయణ, మహిళా శిశు సంక్షేమ శాఖ పీడీ పీ పీ జీ ప్రసూన, మహిళా శిశు సంక్షేమ శాఖ సూపరింటెండెంట్ ఎం.ఎన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

లోకేశ్‌కు రుణపడి ఉంటా..



తన దయనీయ దుస్థితిపై వెంటనే స్పందించి, చర్యలకు ఆదేశించిన మంత్రి నారా లోకేశ్‌కు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని పాముల పాటి జ్యోతి అన్నారు. లోకేశ్‌ను కలిసేందుకు గతంలో ప్రయత్నం చేశానని తెలిపారు. ఇప్పుడు ఆయనే జోక్యం చేసుకొని తన వద్దకు జిల్లా అధికారులను పంపారని ఆనందం వ్యక్తం చేశారు. గుంటూరు జిల్లా కలెక్టర్ కూడా తన దుస్థితిపై చక్కగా స్పందించి అన్ని వివరాలు అడిగి తెలుసుకొని.. కొండంత ధైర్యం నింపారన్నారు. ప్రభుత్వం తన విషయంలో చూపించిన ప్రత్యేక శ్రద్ధకు సంతోషం కలిగిందని జ్యోతి పేర్కొన్నారు.

మురుగుతో.. మ్యాజిక్

(5వ పేజీ తరువాయి)

యాజమన్య సంస్థ పర్యవేక్షణలో మ్యాజిక్ డ్రెయిన్ల నిర్మాణం చేపట్టారు.

పైలెట్ ప్రాజెక్టు కింద ఈ గ్రామాల్లో..

● పల్నాడు జిల్లా: దుర్గి మండలం ఓబులేసుని పల్లెలో రెండు చోట్ల మూడు వందల మీటర్ల పొడవున నిర్మిస్తున్నారు. ఈపూరు మండలం గుండేపల్లిలో 200 మీటర్లలో రెండు కాల్వలు, క్రోసూరు మండలం గాదివారిపాలెంలో 166 మీటర్లలో మూడు, నాదెండ్ల మండలం బుక్కాపురంలో 150 మీటర్లలో ఒక డ్రెయిన్ నిర్మాణం చేపట్టారు.

● బాపట్ల జిల్లా: అద్దంకి మండలం విప్పర్లవారి పాలెంలో 410 మీటర్లలో నాలుగు కాల్వలు, చిన గంజాం మండలం నీలయ్యపాలెంలో 600 మీటర్లలో ఐదు, మార్టూరు మండలం చిమ్మిరిబండలో 700 మీటర్లలో ఏడు, వేమూరు మండలం పోతుమర్రులో 885 మీటర్లలో తొమ్మిది పనులు చేపట్టారు.

● గుంటూరు జిల్లా: దుగ్గిరాల మండలం చింతలపూడిలో 350 మీటర్లలో నాలుగు డ్రెయిన్లను నిర్మిస్తున్నారు. మేడికొండూరు మండలం మంగళగిరిపాడులో 334 మీటర్లలో ఐదు, ప్రత్తిపాడు మండలం తిక్కిరెడ్డిపాలెంలో 190 మీటర్లలో రెండు, తెనాలి మండలం కొలకలూరులో 60 మీటర్ల పొడవున ఒక మ్యాజిక్ డ్రెయిన్ చేపట్టారు.

నిర్మాణం ఇలా..

గ్రామాల్లో రోడ్డుకు పక్కన మురుగు కాల్వ స్థానంలో మ్యాజిక్ డ్రెయిన్ నిర్మిస్తారు. ఇళ్లలో నుంచి వచ్చే వ్యర్థపు నీరు నేరుగా భూమిలోకి ఇంకే విధంగా ఈ కాల్వ నిర్మిస్తారు. వ్యర్థపు నీరు ఆ ఇంటి సమీపంలో నిల్వకుండా మరో చోటకు ప్రవహించకుండా చేస్తారు. ఇందుకోసం మ్యాజిక్ డ్రెయిన్‌లో రెండు అడుగుల లోతు, అరమీటరు వెడల్పుతో కాల్వ తవ్వుతారు. కాల్వకు 50 మీటర్లకు ఒక ఇంకుడు గుంతను ఏర్పాటు చేస్తారు. కాల్వలో కింద నుంచి పైకి గ్రేడెడ్ రాళ్లు, కంకర, ఇసుక వంటి పొరలను ఏర్పాటు చేస్తారు. ఇళ్ల నుంచి వచ్చే నీటిని మళ్లిస్తారు. వ్యర్థ జలాలు సహజంగా వడకట్టుతో భూమిలోకి ఇంకుతాయి.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.60 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	135, 145, 155
చికెన్ విత్ స్కిన్(కిలో)	260.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	270.00

A Strong Message for YOUNGSTERS AND PARENTS



మైత్రి సినిమాస్	- గుంటూరు
సరస్వతి సినిమాస్	- గుంటూరు
గోరంట్ల కాంప్లెక్స్	- ఒంగోలు
లక్ష్మి కాంప్లెక్స్	- తెనాలి
మోహన్ థియేటర్	- చీరాల
గీత మల్టిప్లెక్స్	- నరసరావుపేట
విజేత థియేటర్	- నరసరావుపేట

INDRA FILMS

నేడే బ్రహ్మాండమైన విడుదల

హైదరాబాద్ ప్రీమియర్స్ షోలు అన్నీ హౌస్‌ఫుల్స్ బ్లాక్ బస్టర్ సినిమా



పివిఆర్ సినిమాస్ - గుంటూర్

CONTACT: 9581962726

గుంటూరు సిటీ వార్తలు

◆ గుంటూరు తూర్పు ◆ పశ్చిమ

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్ర॥ 99854 11213 99854 11225 | 99854 01877 99854 04047 99854 01614

దీపం-2 సమస్యలను పరిష్కరించాలి

● జేసీ అశుతోష్ శ్రీవాస్తవ

గుంటూరు, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): దీపం-2 పథకం ద్వారా జిల్లాలో 1257 మందికి సబ్సిడీ నగదు ఖాతాల్లో నమోదు కావడం లేదని వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని డీఆర్‌సీ హాల్లో ఆయన గ్యాస్ ఏజెన్సీలు, డిస్ట్రిబ్యూటర్లు, పౌరసరఫరాల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ గుంటూరు తూర్పు, పశ్చిమ, తెనాలి, మేడికొండూరు మండలాల్లో ఎక్కువగా సబ్సిడీ నగదు జమ కాలేదని ఫిర్యాదులు వచ్చాయన్నారు. ఎవరికైతే నగదు జమ కాలేదో వారి పేర్లతో కూడిన జాబితాను గ్యాస్ ఏజెన్సీలు, డిస్ట్రిబ్యూటర్లకు పంపాలని డీఎస్‌వోని ఆదేశించారు. ఎల్‌డీఎం మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ వినియోగదారులు అప్‌డేటెడ్ ఆధార్ కార్డు, అకౌంట్ పుస్తకం బ్యాంక్‌కు తీసుకువెళ్లి అక్కౌంట్ డీ లింక్ చేయించుకుని మళ్ళీ లింక్ చేయించాల్సి ఉంటుందన్నారు. కొందరికి ఆధార్ బ్యాంకు ఖాతాకు లింక్ కానందున సబ్సిడీ నగదు జమ కావడం లేదని తెలిపారు. అన్ని బ్యాంకుల వారికి సబ్సిడీ నగదు జమ కోసం వచ్చే వినియోగదారులకు సేవలు అందించేలా చూడాలని సూచించారన్నారు. సమావేశంలో డీఎస్‌వో కే శ్రీనివాస్ పాల్గొన్నారు.



దీపం-2 పథకం నగదు జమలో సమస్యలపై సమీక్షిస్తున్న జేసీ అశుతోష్ శ్రీవాస్తవ

నగరాన్ని గ్రీన్ సిటీగా మార్చేందుకు భాగస్వాములు కావాలి

● నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర


ప్రసంగిస్తున్న మేయర్ రవీంద్ర, కమిషనర్, ఇతర అధికారులు

గుంటూరు కార్పొరేషన్, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): నగరంలో ఈ సీజన్‌లో 5 లక్షల మొక్కలు నాటడం ద్వారా నగరాన్ని గ్రీన్ గుంటూరుగా తీర్చిదిద్దుకోవడంలో కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, స్థానిక ప్రజలు భాగస్వాములు కావాలని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర శుక్రవారం కోరారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని శనివారం నగరంలో నిర్వహించడంపై కమిషనర్ పులి శ్రీనివాసులు, విభాగాధిపతులు, కార్పొరేటర్లు, అధికారులతో సంయుక్త సమావేశాన్ని కౌన్సిల్ సమావేశ మందిరంలో నిర్వహించారు. మేయర్ మాట్లాడుతూ, వార్డుల వారీగా కార్పొరేటర్లు స్థానిక ప్రజలతో కలిసి పాల్గొని, వార్డులో అవకాశం ఉన్న ప్రతి ప్రాంతంలో మొక్కలు నాటాలన్నారు. కమిషనర్ శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో మొక్కలను నాటటంతో పాటు హోం కంపోస్ట్, టెర్రస్ గార్డెన్ నిర్వహణపై స్థానిక ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. సమావేశంలో డిప్యూటీ కమిషనర్లు డి.శ్రీనివాసరావు, సీహెచ్ శ్రీనివాస్, బి.శ్రీనివాసరావు, సిటీ ప్లానర్ రాంబాబు, ఎస్‌ఈ (ఇన్‌చార్జి) సుందరరామిరెడ్డి, సీఎంవోహెచ్ (ఇన్‌చార్జి) డాక్టర్ లక్ష్మీనారాయణ, మేనేజర్ బాలాజీ బాషా, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు.

నాయుడు హైస్కూల్ సమస్యల పరిష్కారానికి చర్యలు

నాయుడు హై స్కూల్ వద్ద సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర నగర పాలక సంస్థ అధికారులను ఆదేశించారు. నాయుడు హైస్కూల్ ప్రతినిధులు శుక్రవారం నగర మేయర్‌ను ఆయన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఎస్‌కేవీఆర్ నాయుడు హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు జి.శ్రీనివాసరావు, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

ఖాళీ స్థలాలను శుభ్రం చేయించకపోతే జరిమానా

గుంటూరు కార్పొరేషన్, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): నగరంలో పిచ్చి మొక్కలు పెరిగి ఉన్న ఖాళీ స్థల యజమానులు స్థలాలు శుభ్రం చేసుకోవాలని లేకుంటే అపరాధ రుసుం విధిస్తామని నోటీసులు ఇవ్వాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ప్రజారోగ్య అధికారులు, కార్యదర్శులను ఆదేశించారు. శుక్రవారం కావేరి నగర్, కేవీపీ కాలనీ, రత్నగిరి కాలనీ, విజయపురి కాలనీ తదితర ప్రాంతాల్లో పర్యటించి, పారిశుధ్యం, ఆక్యుపెన్సీ కోసం దరఖాస్తు చేసుకున్న భవనాలను పరిశీలించి సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. కమిషనర్ మాట్లాడుతూ కావేరి నగర్‌లో ఖాళీ స్థలాల్లో తక్షణం కచ్చా డ్రెయిన్ తీసి నీటిని బెయిల్ అవుట్ చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. జీటీ రోడ్డులో ఆక్రమణలను పరిశీలించి వాటిని తొలగించాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. పర్యటనలో పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

'లోక కల్యాణం' పథకంలో వీధి వ్యాపారులకు రుణాలు

● మెప్మా పీడీ విజయలక్ష్మి

గుంటూరు సిటీ, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పీఎం స్వనిధి 2.0 కింద 'లోక కల్యాణం' పథకంలో వీధి వ్యాపారులకు రుణాలు ఇస్తున్నట్లు గుంటూరు మెప్మా పీడీ వి.విజయలక్ష్మి తెలిపారు. గుంటూరులో శుక్రవారం ఆమె మాట్లాడుతూ ఈ పథకం కింద వీధుల్లో చిన్న వ్యాపారం చేసుకునే వారికి రూ.10 వేల నుంచి రూ.50 వేల వరకు రుణం మంజూరు చేస్తామని తెలిపారు. గతంలో రూ.10 వేలు తీసుకున్న వారికి రూ.20 వేలు, గతంలో రూ.20 వేలు తీసుకున్న వారికి రూ.50 వేలు రుణం మంజూరు చేస్తామని వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా అర్హులైన వారిని గుర్తించేందుకు ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తున్నట్లు పీడీ వి.విజయలక్ష్మి తెలిపారు. ఈ నెల 20వ తేదీన గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో, 22న మంగళగిరి మునిసిపల్ కార్యాలయంలో, 23న తెనాలి మునిసిపల్ కార్యాలయంలో, 24న పొన్నూరు మునిసిపల్ కార్యాలయంలో క్యాంపులు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని వీధి వ్యాపారులు ఈ అవకాశం వినియోగించుకోవాలని పీడీ విజయలక్ష్మి పిలుపునిచ్చారు.

నీరు కలుషితంతోనే డయేరియా

● రేట్ పేయర్స్ అసోసియేషన్


బాధితులను పరామర్శిస్తున్న రేట్ పేయర్స్ అసోసియేషన్ ప్రతినిధులు

గుంటూరు కార్పొరేషన్, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి) : నగరంలో వారం రోజులుగా కలుషిత నీరు తాగటం వలనే డయేరియా రోగులు పెరుగుతున్నారని రేట్ పేయర్స్ అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. గుంటూరు జనరల్ ఆసుపత్రిని శుక్రవారం సందర్శించిన బృందం డయేరియా బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను సంపూర్ణంగా నిర్మిస్తే మంచినీరు కలుషితం కాకుండా ఉంటుందన్నారు. డ్రైనేజీ పక్కనున్న మంచినీళ్ళ పైప్ లైన్లనూ సమూలంగా మార్చాలన్నారు. రేట్ పేయర్స్ అసోసియేషన్ గుంటూరు అధ్యక్షులు ఓరుగంటి నారాయణరెడ్డి ప్రసంగిస్తూ కృష్ణా నది నుంచి ఓపెన్ ఛానల్ ద్వారా నీరు రావటంతో కలుషితమౌతుందని, ఓవర్ హెడ్ ట్యాంకులను నిరంతరం క్లీన్ చేయకపోవడం, ట్యాంకులకు పైకప్పులు లేకపోవడం నీరు కలుషితం కావడానికి ప్రధాన కారణం అన్నారు. ఈ కార్యక్రమంలో రేట్ పేయర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నారాయణరెడ్డి, నేతలు వల్లూరి సదాశివరావు, రామాల అంజిరెడ్డి, తిరుమలరావు, గోపి, జనవిజ్ఞాన వేదిక నేత గోరంట్ల వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలి

● ఏపీ గ్రామీణ బ్యాంక్ ఛైర్మన్ ప్రమోద్‌కుమార్ రెడ్డి


విద్యార్థులతో కలిసి మొక్కలు నాటుతున్న ఏపీ గ్రామీణ బ్యాంక్ ఛైర్మన్ ప్రమోద్‌కుమార్ రెడ్డి తదితరులు

గుంటూరు, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చిన్నతనం నుంచే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని చదువుకోవాలని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ ఛైర్మన్ కె.ప్రమోద్‌కుమార్‌రెడ్డి కోరారు. స్వచ్ఛత హే సేవా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రవీంద్రనగర్‌లోని మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించి విద్యార్థులతో ముచ్చటించారు. తాను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్నానని, ఇక్కడ చదువుకునే విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగి మరొకరికి సహాయపడాలని ఛైర్మన్ పిలుపునిచ్చారు. అలానే పరిశుభ్రత, వ్యక్తిగత క్రమశిక్షణ అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వై వీరబాబు, విజిలెన్స్ ఇన్‌ఛార్జ్ హరీష్‌బేడా, బ్యాంక్ జనరల్ మేనేజర్‌లు, వివిధ విభాగాధిపతులు ఉన్నారు.

విద్యారంగ సమస్యలపై అసెంబ్లీలో చర్చ జరగాలి

గుంటూరు(తూర్పు), సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): విద్యారంగంలో నెలకొన్న సమస్యలు, ఎన్నికల్లో ఇచ్చిన హామీలపై అసెంబ్లీలో చర్చ జరగాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బందారపు యశ్వంత్ డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారానికై శుక్రవారం హిమని సెంటర్, గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు, జీవో నెంబరు 77 రద్దు వంటి హామీలు నేటికి నెరవేర్చలేదన్నారు. డిగ్రీలో ఆన్‌లైన్ విధానాన్ని రద్దు చేసి ఆఫ్‌లైన్‌లో నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో అమర్‌నాథ్, ప్రణీత్, అజయ్, సాయి గణేష్, రాహుల్, వెంకట్ కుమార్ పాల్గొన్నారు.

జీవో నెంబర్ 154ను అమలు చేయాలి

● కలెక్టర్‌కు రాష్ట్ర వీఆర్వో సంఘం విజ్ఞప్తి

గుంటూరు కార్పొరేషన్, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): వీఆర్వో గ్రేడ్ 1 నుంచి సీనియర్ అసిస్టెంట్‌లుగా ప్రమోషన్ పొంది నిర్ణీత గడువు తేదీలోగా డిపార్ట్‌మెంట్ టెస్టులు పాస్ కాని వారిని రివర్షన్ చేసి తదుపరి సీనియారిటీ జాబితాలో ఉన్న వారికి ప్రమోషన్ లు కల్పించి జీవో 154 ను అమలు చేయాలని కలెక్టర్ అన్సారియాకి ఏపీ రాష్ట్ర డైరెక్ట్ రిక్రూట్మెంట్ వీఆర్వోల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రసన్న కుమార్ విజ్ఞప్తి చేశారు. కలెక్టర్‌ను శుక్రవారం మర్యాదపూర్వక కలిసి పలు డిమాండ్ లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించి పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ వీఆర్వోల సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సీహెచ్ లూర్దురాజు, ఏపీ డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ వీఆర్వోల గ్రేడ్ 2 వీఆర్వోల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.వెంకటేష్, నాయకులు అరుణ్, నాగసాయి తదితరులు పాల్గొన్నారు.


జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాకు అభినందనలు తెలుపుతున్న ఏపీ డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ వీఆర్వోల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రసన్నకుమార్ తదితరులు

తురకపాలెం బాధిత కుటుంబాలను ఆదుకోవాలి

గుంటూరు(తూర్పు), సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి) : రూరల్ మండలం తురకపాలెంలో చనిపోయిన వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని మాల మహాసభ వ్యవస్థాపక అధ్యక్షుడు మల్లెల వెంకట్రావు డిమాండ్ చేశారు. స్థానిక లాడ్జి సెంటర్ వద్ద శుక్రవారం బాధిత కుటుంబాలతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కలుషిత నీరు తాగి అనేక మంది దళితులు ప్రాణాలు కోల్పోతే ప్రభుత్వం నుంచి సరైన స్పందన లేదని విమర్శించారు. ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ సోమవారం నిర్వహించే పీజీఆర్ఎస్‌ను ముట్టడి చేస్తున్నట్టు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు గోదా జాన్ పాల్, గ్రామ మాజీ సర్పంచ్ నక్క నాగేశ్వరరావు, ఏచూరి వేణు, యామర్తిరాజు తదితరులు పాల్గొన్నారు.

తురకపాలెం గ్రామంలో నీరు సురక్షితమే

● ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ కల్యాణ చక్రవర్తి

గుంటూరు, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): తురకపాలెం నీటి పథకాలు నుంచి సరఫరా చేస్తున్న తాగునీరు, బోరు బావులు సురక్షితమే అని ల్యాబ్ పరీక్షలలో తేలిందని గ్రామీణ నీటి సరఫరా విభాగం పర్యవేక్షక ఇంజనీర్ కళ్యాణ చక్రవర్తి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. తురకపాలెంలో ఆరు బోరు బావులు, రెండు తాగునీటి పథకాలు, 10 చేతి పంపులు పని చేస్తున్నాయని అన్నారు. వీటి నుంచి 16 నమూనాలు సేకరించి వాటర్ టెస్టింగ్ ల్యాబ్‌కు రసాయన, బాక్టీరియా సంబంధిత విశ్లేషణకు పంపించామని తెలిపారు. ల్యాబ్ నివేదికలు ప్రకారం అన్ని అంశాలు నిర్ణీత పరిమితిలోనే ఉన్నాయని, కోలి ఫామ్ బాక్టీరియా, ఇ-కోలి వంటి అంశాలు లేవని తేలిందని వివరించారు. వైద్య ఆరోగ్య శాఖ తమ ల్యాబ్‌లో చేసిన పరీక్షల మేరకు తాగునీటి పథకాలు నుంచి సరఫరా చేస్తున్న నీరు సురక్షితమే అని నిర్ధారించిందన్నారు.

రేపు నమో యువ రన్

గుంటూరు(తూర్పు), సెప్టెంబరు 19(ఆంధ్రజ్యోతి): భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో ఆదివారం నమో యువ రన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు తెలిపారు. శుక్రవారం, యువ మోర్చా సభ్యులతో పోస్టర్లను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ఉదయం 10 గంటలకు స్థానిక ఎన్టీఆర్ స్టేడియం నుంచి లక్ష్మీపురం మదర్ థెరీసా విగ్రహం వరకు ఈ రన్ సాగుతుందని తెలిపారు. పెద్ద ఎత్తున యువత పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

వైద్య కళాశాలలపై జగన్ అసత్య ప్రచారం

గుంటూరు(తూర్పు), సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలలను నిర్మించామని వైసీపీ అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి అసత్య ప్రచారం చేస్తున్నారని టీడీపీ సీనియర్ నాయకుడు కొర్రపాటి సురేష్ అన్నారు. స్థానిక వసంతరాయపురంలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో 5 కాలేజీలు కూడా పూర్తిస్థాయిలో నిర్మించలేదన్నారు. ఆయన అసమర్థతను కప్పిపుచ్చుకునేందుకు మెడికల్ కాలేజీలపై పోరాటం అంటూ కొత్త డ్రామాలు చేస్తున్నాడని మండిపడ్డారు.

జేఎల్ఎమ్ గ్రేడ్-2 ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

గుంటూరు, సెప్టెంబరు 19(ఆంధ్రజ్యోతి): విద్యుత్‌శాఖలో పనిచేసే జేఎల్ఎమ్ గ్రేడ్-2 ఉద్యోగులను క్రమబద్ధీకరించటంతో పాటు అపరిష్కృత సమస్యలు పరిష్కరించాలని కోరుతూ విద్యుత్ జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యోగులు నిరసన తెలిపారు. సంగడిగుంట విద్యుత్‌భవన్ ఎదుట ఉద్యోగులు నల్లరిబ్బన్‌లతో రిలే నిరాహార దీక్షలను జిల్లా జేఏసీ ఛైర్మన్ ఎం.వీరాంజనేయులు శుక్రవారం ప్రారంభించారు. జేఏసీ నాయకులు విజయకృష్ణ, పఠాన్ ఖాన్, సుభాని, గురునాధం, సుబ్బారావు, కోటేశ్వరరావు ఉన్నారు.

కుల గణన తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

గుంటూరు, సెప్టెంబరు 19(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో సమగ్ర కులగణన చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మర క్రాంతికుమార్ కోరారు. చుట్టుగుంట సమీపంలోనున్న సంఘం కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీ కుల జనగణన చేసి జనాభా దామాషా నిష్పత్తి ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు.

27న గుర్రం జాషువా జయంతి సభ

గుంటూరు (తూర్పు), సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి) : బ్రాడీపేట, సీపీఎం కార్యాలయంలోని గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రంలో ఈనెల 27న నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా 130వ జయంతి సభను నిర్వహిస్తున్నట్టు విజ్ఞాన కేంద్రం మేనేజింగ్ ట్రస్టీ పాశం రామారావు అన్నారు. ఆహ్వాన పత్రికలను శుక్రవారం ఆయన ఆవిష్కరించారు. సాహితీవేత్త, రాజకీయ విశ్లేషకులు తెలకపల్లి రవికి 2025 జాషువా సాహిత్య పురస్కారాన్ని అందిస్తున్నట్టు తెలిపారు. కమిటీ కన్వీనర్ ఎన్.భావన్నారాయణ మాట్లాడుతూ కార్యక్రమంలో భాగంగా 21న సీనియర్, జూనియర్ విభాగాల్లో బ్రాడీపేట, యూటీఎఫ్ కార్యాలయంలో పద్యపఠన పోటీలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఆసక్తి కలిగిన వారు తమ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో చిష్టీ, డి.లక్ష్మీనారాయణ, వై.కృష్ణకాంత్, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యాభివృద్ధిపై 21న అవగాహన సదస్సు

గుంటూరు(విద్య), సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): యువతలో నైపుణ్యాలు పెంపొందించడమే లక్ష్యంగా ఈనెల 21న ఎన్జీవో కల్యాణమండపంలో (మెడికల్ కళాశాల రోడ్డులో) ఉచిత అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ శుక్రవారం తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో ఉద్యోగాలే లక్ష్యంగా యువతకు ఈ శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. సివిల్స్, ఏపీపీఎస్సీ, ఎస్ఎస్‌సీ, ఆర్ఆర్‌బీ, ఎస్‌బీఐ, సంస్థలు నిర్వహించే పోటీ పరీక్షలకు అవసరమైన శిక్షణ ఇచ్చేందుకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీలు అశోక్‌బాబు, డాక్టర్ ఏఎస్ రామ కృష్ణ, విజయసాధన కిషోర్, ఎన్ఆర్ఐ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పిడికిటి తిలక్‌బాబు, బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్, బుచ్చి రాంప్రసాద్, ఏపీ ఎన్నార్టీ సీఈవో వేమూరి రవి హాజరుకానున్నట్లు వెల్లడించారు.

గుంటూరులో ఫార్మకాలజీ జాతీయ వైద్య సదస్సు

● బ్రోచర్ ఆవిష్కరించిన జీఎంసీ ప్రిన్సిపాల్

గుంటూరు మెడికల్, సెప్టెంబరు 19(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ ఫార్మకాలజిస్ట్స్ సొసైటీ ఏడో జాతీయ వైద్య సదస్సు డిసెంబరు 5, 6 తేదీల్లో గుంటూరు వైద్య కళాశాల జింకానా ఆడిటోరియంలో జరుగుతుందని జీఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్‌వీ సుందరాచారీ తెలిపారు. శుక్రవారం వైద్య కళాశాల ప్రిన్సిపాల్ చాంబర్‌లో జరిగిన కార్యక్రమంలో ఫార్మకాలజిస్ట్స్ జాతీయ వైద్యసదస్సుకు సంబంధించిన కరపత్రాలు, బ్రోచర్లను డాక్టర్ సుందరాచారీ, వైస్ ప్రిన్సిపాళ్లు డాక్టర్ శ్రీధర్, డాక్టర్ మాధవీ ఆవిష్కరించారు. కాగా ఐదో జాతీయ ఫార్మకో విజిలెన్స్ వారోత్సవాల సందర్భంగా మెడికల్ పీజీ విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఇందులో విజేతలుగా నిలిచిన వారికి డాక్టర్ సుందరాచారీ, డాక్టర్ సాల్మన్‌రాజు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ త్రివేణి పాల్గొన్నారు.

బీజేపీ అనుబంధ సంస్థలా పనిచేస్తున్న ఈసీ

గుంటూరు(తూర్పు), సెప్టెంబరు 19(ఆంధ్రజ్యోతి): భారత ఎన్నికల కమిషన్ (ఈసీ) స్వతంత్ర సంస్థగా కాకుండా బీజేపీకి అనుబంధ సంస్థలా పనిచేస్తుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జంగాల అజయ్ కుమార్ విమర్శించారు. కొత్తపేట, మల్లయ్య లింగం భవన్లో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల కమిషన్ స్వయంగా అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరించడం దేశానికి ప్రమాదకరమన్నారు. మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరించాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహ రించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మేడా హనుమంతురావు, ఆకిటి అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

నేడు భారీ మట్టి మహాగణపతి నిమజ్జనం

గుంటూరు(తూర్పు), సెప్టెంబరు 19(ఆంధ్రజ్యోతి): ఇన్నర్‌రింగు రోడ్డులోని కొలువైన మహా గణపతి మట్టి విగ్రహాన్ని శనివారం నిమజ్జనం నిర్వహిస్తున్నట్టు ఉత్సవ కమిటీ కార్యదర్శి లక్ష్మారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఉదయం 11 గంటలకు అన్నదానం, అనంతరం స్వామి వారి 99 కేజీలు, 999 కిలోల రెండు లడ్డులతో పాటు శ్రీశైల దేవ స్థానం వారిచే అలంకరించిన వరి కంకులమాల వేలం పాట నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అనంతరం సాయంత్రం ఆరు గంటలకు ప్రత్యేక ఏర్పాట్లతో స్థానం వద్దనే నిమజ్జనం చేయనున్నట్టు పేర్కొన్నారు. ఉత్సవంలో నగర వాసులు పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందాలని కోరారు.

గంజాయి విక్రయిస్తున్న ఐదుగురి అరెస్టు

గుంటూరు, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): స్థానిక లాలాపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని తిరుమలాచారి కాలనీ సమీపంలోని పీవీ నగర్ వద్ద గంజాయి కలిగివున్న ఐదుగురిని అదుపులోకి తీసుకొని వారి నుంచి సుమారు కేజీ గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. సంగడిగుంటలోని ఐపీడీ కాలనీ ఎనిమిదో లైనుకు చెందిన గొడుగు దుర్గాప్రసాద్, సంగడిగుంట ఎల్ఆర్ కాలనీ నాలుగో లైన్‌కు చెందిన పాశం పుల్లారావు, ఏటీ అగ్రహారం 10వ లైన్‌కి చెందిన బలుసుపాటి విజయ దుర్గాప్రసాద్, నల్లచెరువు జీరో లైన్‌కు చెందిన షేక్ మదార్‌వలి అలియాస్ సోహెల్, బాషా హోటల్ వెనుక ప్రాంతానికి చెందిన ముడి యాల సుదర్శన్‌రెడ్డి తదితరులను పోలీసులు అరెస్టు చేశారు. నిందితులు ఒడిశా రాష్ట్రం లోని బరంపూర్ నుంచి గంజాయి కొనుగోలు చేసి గుంటూరు ఏరియాలో అమ్ముతున్నట్లు పోలీసుల విచారణలో తేలింది.

బీటెక్ విద్యార్థి అదృశ్యం

స్థానిక నగరంపాలెం పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఏసీ కళాశాలకు చెందిన హైయ్యర్ హాల్ కాంపౌండ్‌లోని హాస్టల్ నుంచి బీటెక్ విద్యార్థి అదృశమయ్యాడు. ఏలూరు జిల్లా మండవల్లి మండలం తక్కెళ్ళపాడు గ్రామానికి చెందిన దావులూరి రాజకుమార్ చిలకలూరిపేట రోడ్డులోని ఓ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ చదువుతున్నాడు. ఈనెల 9న ఉదయం హాస్టల్ నుంచి కళాశాలకు వెళ్తున్నాను అని చెప్పి బయటకు వచ్చాడు. అయితే ఆరోజు రాజకుమార్ కళాశాలకు రాలేదని ప్రిన్సిపాల్ తల్లిదండ్రులకు ఫోన్ చేశారు. వెంటనే తల్లిదండ్రులు రాజకుమార్ స్నేహితుడిని సంప్రదించి విషయం తెలుసుకొని.. తండ్రి దావులూరి ఏలియా ఇచ్చిన ఫిర్యాదు మేరకు నగరంపాలెం పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విజిబుల్ పోలీసింగ్‌తో చట్ట వ్యతిరేక కార్యకలాపాల కట్టడి

గుంటూరు, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): విజిబుల్ పోలీసింగ్ ద్వారా చట్ట వ్యతిరేక కార్యకలాపాలు కట్టడి చేయొచ్చని ఎస్పీ వకుల్ జిందాల్ స్పష్టం చేశారు. ఎస్పీ ఆదేశాలతో శుక్రవారం జిల్లా వ్యాప్తంగా పోలీసులు రోడ్లపైకి వచ్చారు. ఇక నుంచి ప్రతి రోజు అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలోని ప్రధాన కూడళ్లు, వ్యాపార సముదాయాలు, జన సంచారం ఎక్కువగా ఉండే ప్రదేశాలు, ఆస్పత్రులు, బ్యాంకులు, ఇతర సున్నితమైన ప్రదేశాల్లో పోలీస్ అధికారులు, సిబ్బంది విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలన్నారు. తద్వారా సంఘ విద్రోహ శక్తుల ఆగడాలకు అడ్డుకట్ట వేస్తూ అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకునే వీలుందన్నారు.

మూడో అంతస్తు నుంచి జారిపడి పెయింటర్ మృతి

స్థానిక నల్లపాడు పోలీస్‌స్టేషన్ పరిధిలోని గోరంట్ల లక్ష్మీనగర్ చైతన్య కళాశాల సమీపంలోని నూతనంగా నిర్మిస్తున్న శ్రీసాయి గెలాక్సీ అపార్టుమెంట్ మూడో అంతస్తు నుంచి జారిపడి పెయింటర్ షేక్ అలీమ్(39) మృతి చెందగా, మరో పెయింటర్ ఉత్తరాది శ్రీనివాసాచారి గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అమరావతి రోడ్డులోని కొండయ్య కాలనీకి చెందిన నందిగామ అరుణ, షేక్ అలీమ్ 2016లో ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. వారికి 13 నెలల కుమార్తె ఉంది. అలీం పెయింటింగ్ పనులకు వెళుతుంటాడు. రోజు మాదిరిగానే శుక్రవారం కూడా అలీం పనికి వెళ్లాడు. పరంజాపై నిలబడి అపార్టుమెంట్ మూడో అంతస్తుకు పెయింటింగ్ వేస్తుండగా హలీంతో పాటు శ్రీనివాసాచారి కాలుజారి కింద పడ్డారు. దెబ్బలు తగలడంతో ఇన్నర్ రింగ్ రోడ్డులోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అజీమ్ తలకు బలమైన గాయం కావడంతో ఆయనను జీజీహెచ్‌కు తరలించారు. మేస్త్రి కోటేశ్వరరావు వచ్చిన సమాచారంతో భార్య అరుణ బంధువులు జీజీహెచ్‌కు వెళ్లారు. అలీమ్ పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. భార్య అరుణ ఫిర్యాదు మేరకు నల్లపాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జీజీహెచ్‌కు మరిన్ని నిధులు కేటాయించాలి

● శాసన సభలో గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్


శాసన సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నసీర్

గుంటూరు, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): నిరుపేదల వైద్యానికి వరప్రదాయినిగా ఉన్న గుంటూరు ప్రభుత్వాస్పత్రి అభివృద్ధికి నిధులు కేటాయించాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ కోరారు. అసెంబ్లీ సమావేశాల్లో శుక్రవారం ఆయన మాట్లాడారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గుంటూరు ప్రభుత్వాస్పత్రి అభివృద్ధికి తీసుకున్న అభివృద్ధికి కార్యక్రమాలను వివరిస్తూనే, జీజీహెచ్‌కు రోజురోజుకు పెరుగుతున్న రోగుల సంఖ్యను బట్టి మౌలిక వసతులు కల్పించాల్సిన విషయాన్ని ప్రస్తావించారు. జీజీహెచ్‌కు ఎన్టీఆర్ వైద్య సేవ నిధుల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని వెంటనే విడుదల చేయించాలని కోరారు. ప్రతి రోజూ 3 నుంచి 4 వేల వరకు మంది ఔట్ పేషెంట్లు వస్తున్నారని, 1500 వరకు బెడ్లు ఉన్నాయని వివరించారు. దీనిపై వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సానుకూలంగా స్పందించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో ఎన్టీఆర్ వైద్యసేవ కింద 13.42 మంది లబ్ధి పొందారని వెల్లడించారు.

నేడు బీసీ సంక్షేమ హాస్టల్ ప్రారంభం

ఎన్నో ఏళ్లుగా వెనుకబడిన తరగతుల విద్యార్థులు ఎదురుచూస్తోన్న బీసీ సంక్షేమ హాస్టల్ శనివారం ప్రారంభం కానుంది. ఎమ్మెల్యే నసీర్ ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే బీసీ సంక్షేమ హాస్టల్ నిర్మాణం కోసం నిధులు సాధించారు. ఈ నేపథ్యంలో అన్ని సదుపాయాలతో బీసీ హాస్టల్ ప్రారంభానికి సిద్ధమైంది. కార్యక్రమానికి కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయులు, మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు నక్కా ఆనంద్‌బాబు, తూర్పు ఎమ్మెల్యే నసీర్, ఇతర ప్రజాప్రతినిధులు హాజరుకానున్నారు.

ప్లాస్టిక్ వ్యర్థాలపై ఉక్కుపాదం మోపాలి

● శాసనసభలో ఎమ్మెల్యే గళ్లా మాధవి


ప్లాస్టిక్ కాలుష్యంపై ఫొటోలు చూపుతున్న ఎమ్మెల్యే గళ్లా మాధవి

గుంటూరు, సెప్టెంబరు 19(ఆంధ్రజ్యోతి) : ప్లాస్టిక్ వ్యర్థాలపై ఉక్కుపాదం మోపాల్సిన సమయం ఆసన్నమైందని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి అన్నారు. అసెంబ్లీ వర్షాకాల సమావేశాల్లో శుక్రవారం ప్రశ్నోత్తరాల సమయంలో ఆమె ప్లాస్టిక్ కాలుష్య సమస్యపై తన గళం వినిపించారు. ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ నగరంలో రోజుకు సుమారు 17 టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు ఉత్పత్తి అవుతున్నాయని, అందులో 30 శాతం బయోడీగ్రేడ్ కాని పాలిథిన్ కవర్లే అని వివరించారు. ఇటీవల కురిసిన చిన్నపాటి వర్షానికే నగర డ్రెయిన్లు మునిగి పొంగిపోవడం, వీధులు జలమయం కావడం కూడా ఈ ప్లాస్టిక్ వ్యర్థాల వలననే అని ఆమె సభ దృష్టికి తీసుకెళ్లారు. ఉప్పలపాడు బర్డ్ శ్యాంక్చురీ ఒకప్పుడు ఎనిమిది అడుగుల లోతు ఉండేదని, కానీ పర్యాటకులు, ప్రజల నిర్లక్ష్య ప్లాస్టిక్ వాడకం వల్ల ఇప్పుడు అది ఐదు అడుగులకు తగ్గిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా గుంటూరును ఎయిర్ పొల్యూషన్ హాట్‌స్పాట్‌గా పేర్కొనడం చాలా ఆందోళనకరమని తెలిపారు. దీనికి సంబంధించిన ఫొటోలు చూపిస్తూ, అధికారుల నిర్లక్ష్యాన్ని ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఎత్తి చూపారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పందిస్తూ ఉప్పలపాడు బర్డ్ శ్యాంక్చురీని దసరా తర్వాత తాను స్వయంగా వెళ్ళి పరిశీలిస్తానన్నారు. ప్లాస్టిక్ వల్ల పర్యావరణం, మానవ ఆరోగ్యం, పశువులపై తీవ్రమైన ప్రభావాలు పడుతున్నాయని ఆయన స్పష్టం చేశారు. రాబోయే అసెంబ్లీ సమావేశాలలో పర్యావరణంపై ప్రత్యేక చర్చ జరగాలన్నారు.

ఆర్‌వీఆర్ జేసీలో ముగిసిన ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్

గుంటూరు (విద్య), సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): స్థానిక చౌడవరంలోని ఆర్‌వీఆర్ అండ్ జేసీ ఇంజనీరింగ్ కళాశాలలో ఐదు రోజులుగా సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో జరుగుతున్న ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం శుక్రవారం ముగిసింది. ఆన్‌లైన్ ద్వారా నిర్వహించిన ఈ కార్యక్రమంలో దేశ వ్యాప్తంగా ఇంజనీరింగ్ కళాశాల నుంచి 1,065 మంది హాజరయ్యారని ప్రిన్సిపల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్ వెల్లడించారు. సివిల్ ఇంజనీరింగ్ రంగంలో కొత్త సాంకేతిక పరిజ్ఞానాలను ఆవిష్కరించి, వాటిని విద్యార్థులకు చేరవేసే దిశగా అధ్యాపకులు బోధనా సరళిలో పురోగతి సాధించాలని ముఖ్యఅతిథిగా హాజరైన ఉష్మా ఇన్ఫినిటీ కన్‌స్ట్రక్షన్ లిమిటెడ్ టెక్నికల్ డైరెక్టర్ ఖైజాద్ అన్నారు. సుస్థిరమైన నిర్మాణాల కోసం స్మార్ట్ మెటీరియల్స్ వినియోగం భవిష్యత్తుకు అవసరమని, ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు పరిశోధన, బోధనలో నాణ్యతను పెంచుతాయన్నారు. ఇంజనీరింగ్, ఆర్కిటెక్చరల్ నిపుణులైన డాక్టర్ ఎల్ఆర్ మంజునాథ (మహారాష్ట్ర), డాక్టర్ శ్రీనివాస్ ఒగ్గు(చెన్నై) తదితరులు పాల్గొని తమ సందేశం అందించారు.


కార్యక్రమానికి హాజరైన సివిల్ ఇంజనీరింగ్ అధ్యాపకులు, నిపుణులు

జిల్లాలో 4888 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు

గుంటూరు సిటీ, సెప్టెంబర్ 19 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో 4888.03 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి అయితా నాగేశ్వరరావు తెలిపారు. శుక్రవారం గుంటూరులో ఆయన మాట్లాడుతూ జిల్లా లో 85682 హెక్టార్లలో పత్తి, వరి, ఇతర పంటలు సాగు చేసినట్లు తెలిపారు. సాగు చేయబడిన పంటలకు సెప్టెంబర్ నెలాఖరు వరకు 24012 మెట్రిక్ టన్నులు యూరియా అవసరం కాగా, ఇప్పటికే 26506 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేశామని తెలిపారు. తాజాగా రైతులు వేసిన పంటలను ఈ క్రాఫ్‌లో నమోదు చేశామని తెలిపారు. ఆ సమాచారం ఆధారంగా జిల్లాకు ఎంత మేరకు యూరియా అవసరం అవుతుందో అందుకు సంబంధించిన ఇండెంట్‌ను కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి పంపుతామని అన్నారు. జిల్లాకు కేటాయించిన ఎరువులు ఇతర రాష్ట్రాలకు తరలకుండా సరిహద్దుల్లో నిఘా ఏర్పాటు చేశామని తెలిపారు. వ్యాపారులు రైతులకు ఇబ్బంది కలిగించినా, అధిక ధరలకు విక్రయించినా లైసెన్సులు రద్దు చేస్తామని ఆయన హెచ్చరించారు.

చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యవర్గానికి నామినేషన్లు

గుంటూరు, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): ది ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యవర్గం ఎన్నికకు సంబంధించి నామినేషన్‌ల దాఖలు ప్రక్రియ శుక్రవారం జరిగింది. జిన్నాటవర్ సెంటర్‌లోని కార్యాలయంలో చాంబర్ శాశ్వత గౌరవాధ్యక్షుడు ఆతుకూరి ఆంజనేయులు, అధ్యక్షుడు యేల్చూరి వెంకటేశ్వర్లు నేతృత్వంలో నామినేషన్‌లను స్వీకరించారు. శనివారం నామినేషన్‌లు సమర్పించిన వారి జాబితా విడుదల చేయనున్నారు. 22న నామినేషన్‌ల పరిశీలన అనంతరం నామినే షన్‌ల జాబితా కార్యాలయ బోర్డుపై ప్రకటించనున్నారు. 25న సాయంత్రం ఐదు గంటలలోపు నామినేషన్లు ఉపసంహరించుకొనే అవకాశం ఉంటుందని తెలిపారు. 26న సాయంత్రం నామినేషన్‌లు వేసిన సభ్యుల తుది జాబితా బోర్డుపై ప్రకటించనున్నారు. 29న చాంబర్ కార్యవర్గ ఎన్నికలు నిర్వహించనున్నారు. శుక్రవారం గత ఎన్నికల్లో అధ్యక్ష పదవికి పోటీ చేసిన రంగా బాలకృష్ణ, రంగా రామకృష్ణలు నామినేషన్‌లు దాఖలు చేశారు. కార్యక్రమంలో చాంబర్ సభ్యులు తూనుగుంట్ల నాగేశ్వరరావు, గొల్లపూడి కాశీరాంబాబు, షరాబు కృష్ణమూర్తి, టీఎల్‌వీ వీరాంజనేయులు, అన్నా పూర్ణచంద్రరావు, ఆతుకూరి నగేష్‌కుమార్ తదితరులున్నారు.

హార్డ్ టెన్నిస్ పోటీల్లో సీతారామయ్య హైస్కూల్ ప్రథమం

గుంటూరు(కార్పొరేషన్), సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): ఇటీవల సౌత్ ఇండియన్ జూనియర్ హార్డ్ టెన్నిస్ స్టేట్ ఛాంపియన్ షిప్ వారు విజయవాడలో నిర్వహించిన పోటీల్లో శ్రీ పాటిబండ్ల సీతారామయ్య సీబీఎస్ఈ స్కూల్ పాఠశాల విద్యార్థి చేబ్రోలు హర్షవర్ధన్ పాల్గొని అండర్ 14 కేటగిరీలో ప్రథమ, అండర్ 16 కేటగిరీలో తృతీయ స్థానాలు సాధించినట్లు పాఠశాల సెక్రటరీ, కరెస్పాండెంట్ పాటిబండ్ల విష్ణువర్ధన్ శుక్రవారం తెలిపారు. పాఠశాలలో విద్యార్థిని అభినందించారు. పాఠశాల పాలకవర్గ సభ్యులు గింజుపల్లి వరప్రసాదరావు, అకడమిక్ డైరెక్టర్ లేళ్ల కృష్ణవేణి, ప్రిన్సిపాల్ దుర్గాశ్యామ్, ప్రైమరీ కోఆర్డినేటర్ దిల్ జహాన్, ప్రీ-ప్రైమరీ కోఆర్డినేటర్ శ్రీదేవి, ఇన్‌చార్జి హరిప్రియ పాల్గొన్నారు.

గుంటూరు రూరల్ వార్తలు

◆ మంగళగిరి ◆ తాడికొండ ◆ ప్రత్తిపాడు

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్రదించండి 98484 11050 99854 03281

వృద్ధుడిపై పోక్సో కేసు నమోదు

ప్రత్తిపాడు, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): ప్రాథమిక పాఠశాలలో చిన్నారులతో వృద్ధుడు అసభ్యంగా తాకడంతో పోక్సో కేసు నమోదు చేశారు. స్థానిక పోలీసుల వివరాల మేరకు.. మండలంలోని రావిపాటివారిపాలెం ప్రాథమిక పాఠశాలలో వాసిమళ్ల నాగమ్మ పారిశుద్ధ్య పనిచేస్తోంది. ఆమె అనారోగ్యంతో ఉండడంతో.. భర్త సామియేలు మరుగుదొడ్లు కడిగేందుకు పాఠశాలకు వస్తున్నాడు. వాటర్ కూలర్ ఉన్న గదిలోకి ముగ్గురు చిన్నారులు మంచినీటి కోసం రావడంతో సామియేలు వారితో అసభ్యంగా ప్రవర్తించాడు. ఈ విషయాన్ని చిన్నారులు తమ తల్లిదండ్రులకు తెలిపారు. దీంతో తల్లిదండ్రులు ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వృద్ధుడిపై పోక్సో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నరహరి తెలిపారు. నిందితుడు గ్రామం నుంచి పరారయ్యాడు.

తురకపాలెంలో నీరు సురక్షితమే

● ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ

గుంటూరు, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): తురకపాలెం నీటి పథకాలు నుంచి సరఫరా చేస్తున్న తాగు నీరు, బోరు బావులు సురక్షితమే అని లాబ్ పరీక్షలలో తేలిందని గ్రామీణ నీటి సరఫరా విభాగం పర్యవేక్షక ఇంజనీర్ కళ్యాణ చక్రవర్తి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. తురకపాలెంలో ఆరు బోరు బావులు, 90 వేలు లీటర్లు, 40 వేలు లీటర్లు సామర్థ్యం గల రెండు తాగునీటి పథకాలు ఉన్నాయన్నారు. 4.95 కిలో మీటర్ల మేర పైప్ లైన్లు వేసి నీటిని సరఫరా చేస్తున్నామని చెప్పారు. గ్రామంలో 10 చేతి పంపులు పని చేస్తున్నాయన్నారు. వీటి నుంచి 16 నమూనాలు సేకరించి పరీక్షించారు. వైద్య ఆరోగ్య శాఖ ల్యాబ్ కూడా తమ ల్యాబ్‌లో చేసిన పరీక్షల మేరకు తాగునీటి పథకాలు నుంచి సరఫరా చేస్తున్న నీరు సురక్షితమే అని నిర్ధారించిందన్నారు.

గుండెపోటుతో వీఐటీ విద్యార్థి మృతి

తుళ్లూరు, (ఐనవోలు) సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని ఐనవోలు వీఐటీ - ఏపీ యూనివర్శిటీలో ఇంజనీరింగ్ (సీఈసీ) ఫైనలియర్ చదువుతున్న శుభన్ సాయి (21) గురువారం క్యాంపస్‌లో గుండెపోటుతో కుప్పకూలిపోయాడు. ప్రాజెక్టు వర్క్ ప్రజెంటేషన్ ఇవ్వటానికి వెళ్లే క్రమంలో ఈ సంఘటన చోటు చేసుకుంది. విద్యార్థిని వెంటనే తాడేపల్లి మణిపాల్ హాస్పటల్ కు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు ధ్రువీకరించారు. పోస్టు మార్టం నిమిత్తం విద్యార్థి మృతదేహాన్ని మంగళగిరి ఎయిమ్స్‌కు తరలించారు. తండ్రి టి.మల్లికార్జున్ ఫిర్యాదుపై తుళ్లూరు ఎస్ఐ మురళి కేసు నమోదు చేశారు.

క్లుప్తంగా...

● పెదనందిపాడు,సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): పెదనందిపాడు మండల ప్రజా పరిషత్ ఇన్‌చార్జ్ అధికారిగా కేవీ స్వామిరెడ్డి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. కార్యాలయ సూపరింటెండెంట్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ అదనపు బాధ్యతలు చేపట్టారు.

● తాడేపల్లి: మహిళల సంరక్షణ కోసం ఏర్పాటుచేసిన శక్తి యాప్ గురించి శుక్రవారం మండలంలోని ఉండవల్లి సెంటర్ వంశీ అకాడమిలో పోలీసు శాఖవారు అవగాహన సదస్సు నిర్వహించారు. సైబర్ నేరాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పోలీస్ టోల్ ఫ్రీ నెం 100ను 112గా మార్చిన విషయాన్ని వివరించారు.

● దుగ్గిరాల: ఎరువులు, పురుగుమందుల అవశేషాలు లేని ధాన్యానికి విదేశీ మార్కెట్లో మన పంటలకు ఈధృవీకరణ పత్రంతోపాటు, మంచి ధరకూడా లభిస్తుందని మండల వ్యవసాయాధికారి ఆర్.విజయబాబు అన్నారు. మండలగ్రామం చిలువూరులో ఉత్తమ యాజమాన్యపద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు.

● దుగ్గిరాల, ఫిరంగిపురం: కేఆర్‌కొండూరు, మంచికలపూడి, ఫిరంగిపురం పరిధిలోని అల్లంవారిపాలెం, వసంతనగర్, ఆరోగ్యనగర్, ఎన్‌టీఆర్ కాలనీల్లోఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల విద్యుత్‌సరఫరాను శనివారం నిలిపివేస్తున్నట్లు ఏఈ గోపి, ఏఈ దుర్గా ప్రసాదు తెలిపారు.

● దుగ్గిరాల: చిలువూరు-పెదవడ్లపూడి మధ్య పొలాల్లో జరుగుతున్న పేకాట శిబిరంపై దాడిచేసి ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. అక్కడ కారు, నాలుగు బైక్‌లు, వారివద్ద రూ.1లక్ష37వేల నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ వెంకటరవి తెలిపారు.

● మంగళగిరి సిటీ: శ్రీ మార్కండేయ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో చేనేత వర్గానికి చెందిన పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించే నిమిత్తం దరఖాస్తులను అందజేస్తున్నట్లు సొసైటీ ప్రతినిధులు తెలిపారు. ఈ నెల 21వ తేదీ నుంచి మంగళగిరి షరాబ్ బజారులోని మాస్టర్ వీవర్స్ అసోసియేషన్ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయడం జరుగుతుందన్నారు.

● పెదనందిపాడు: మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో శుక్రవారం ఆర్ఎస్‌కే సిబ్బందితో ఏవో ఐ.సుబ్రహ్మణ్యం సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో ఖరీఫ్‌లో సాగుచేసిన పంటల వివరాలను ఆన్‌లైన్లో నమోదు చేసి, రైతులకు సూచనలందించాలన్నారు.

● పెదనందిపాడు: పాలరైతులకు మెరుగైన సేవలందించడమే సంగం డెయిరీ లక్ష్యమని డైరెక్టర్లు గొల్లపూడి శ్రీనివాసరావు, దేవిరెడ్డి వెంకటసుబ్బయ్యలు అన్నారు. మండల పరిధిలోని రాజుపాలెం, అన్నపర్రు, కొప్పర్రు గ్రామాల్లో శుక్రవారం పాలుపోసిన రైతులకు శుక్రవారం బోనస్ పంపిణీచేశారు. 64మంది రైతులకు రూ.1,55,770ల నగదును రైతులకు పంపిణీ చేశారు.

● దుగ్గిరాల: విజయవాడ ప్రకాశం బ్యారేజి నుంచి పశ్చిమ డెల్టాకు 6522 క్యూసెక్కుల నీరు శుక్రవారం విడుదల చేస్తున్నట్లు నీటిపారుదల శాఖ అధికారులు తెలిపారు. ప్రస్తుతం బ్యారేజివద్ద 12.0 అడుగుల నీటిమట్టం ఉండగా దిగువకు 2,29,225 క్యూసెక్కులనీరు విడుదల చేస్తున్నారు. దుగ్గిరాల సబ్‌డివిజన్ నుంచి హైలెవెల్ చానల్‌కు నీటి విడుదల నిలిపివేశారు. రేపల్లె కాల్వకు 157488, తూర్పుకాల్వకు 488, పశ్చిమకాల్వకు 250, నిజాంపట్నం కాల్వకు 474, కొమ్మమూరు కాల్వకు 3280క్యూసెక్కులనీరు, విడుదల చేస్తున్నారు.

ఆదమరిస్తే అంతే సంగతులు...

● దెబ్బతిన్న బకింగ్‌హామ్ కాల్వ రెయిలింగ్ ● పునరుద్ధరించాలని పలువురి విజ్ఞప్తి



లారీ ఢీకొట్టడంతో దెబ్బతిన్న బకింగ్‌హామ్ కాల్వ రెయిలింగ్

దుగ్గిరాల, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): తెనాలి-విజయవాడ ప్రధాన రహదారిలో బకింగ్‌హామ్ కాల్వకు ఉన్న రెయిలింగ్ దెబ్బతిని ప్రమాదకరంగా మారింది. వాహన చోదకులు ఏమాత్రం ఆదమరుపుగా ఉన్నా ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. బకింగ్‌హామ్ కాల్వ రెయిలింగ్‌ను పునరుద్ధరించాలని వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు. నిత్యం రద్దీగా ఉండే ప్రధాన రహదారిలో రాత్రి వేళల్లో ప్రయాణించే ద్విచక్రవాహనదారులు వెనుక నుంచి వేగంగా వచ్చే భారీ వాహనాలను తప్పించుకునే క్రమంలో రోడ్డు అంచుకు వెళ్లి ప్రమాదాల బారిన పడుతున్నారు. నిత్యం వందలాది వాహనాలు ప్రయాణించే ఈ రహదారిపై ప్రమాదాల నియంత్రణకు కాలువపై ఇనుపరెయిలింగ్ ఏర్పాటు చేశారు. కాగా ఇటీవల జరిగిన పలు ప్రమాదాల కారణంగా తుమ్మపూడి, దుగ్గిరాల, మోరంపూడి, దుగ్గిరాల పాతలాకు వద్ద రెయిలింగ్ పూర్తిగా దెబ్బతింది. మోరంపూడి గ్రామం సమీపంలో బియ్యంలోడు లారీ, గ్యాస్‌సిలెండర్ల లారీ ప్రమాదానికి గురై కాల్వలో పడిపోయాయి. కాగా నాలుగురోజుల క్రితం సినిమాహాలు సమీపంలో బూడిదలోడు లారీ అదుపుతప్పి రెయిలింగ్‌ను ఢీకొట్టి కాల్వ అంచున బోల్తాకొట్టి ఆగింది. అధికారులు స్పందించి రెయిలింగ్‌ను తిరిగి ఏర్పాటుచేసి ప్రమాదాలను నియంత్రించాలని వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

వైద్య శిబిరంలో మహిళలకు పరీక్షలు



కుంచనపల్లిలో జరిగిన వైద్య శిబిరంలో పాల్గొన్న సిబ్బంది

తాడేపల్లి, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): తాడేపల్లి మండలం కుంచనపల్లి ఆయుష్మాన్ భారత్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో డాక్టర్ నాగేంద్ర నేతృత్వంలో స్వస్థ్ నారీ స్వశక్త్ పరివార్ అభియాన్ వైద్య శిబిరంను శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా కూటమి నాయకులు బీజేపీ రూరల్ మండల సేవా పక్వాడా ఇన్‌చార్జి మునగపాటి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. కాగా తాడేపల్లి పీహెచ్‌సీలో నిర్వహించిన కార్యక్రమంలో టీడీపీ నేతలు దాసరి కృష్ణ, బసివిరెడ్డి, బీజేపీ నేత టంకసాల ఈశ్వరనాయుడు పాల్గొన్నారు.

● పెదనందిపాడు: ప్రజారోగ్యంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని పీఏసీఎస్ చైర్ పర్సన్ బత్తిని వేణు అన్నారు. మండల పరిధిలోని కొప్పర్రు సత్యసాయిబాబా కళ్యాణ మండపంలో స్వస్థ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వైద్యఆరోగ్య శాఖ వారు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. రక్త పరీక్షలు, బీపీ, షుగర్ వ్యాధుల పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యాధికారులు ప్రియంవధ, నందకుమార్, సీహెచ్‌వో ఎస్ఆర్ ప్రసాద్ స్వామి, సూపర్‌వైజర్ చెన్నయ్య, హెచ్ఈ సుప్రజ, ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

● ఫిరంగిపురం: మండలంలోని పొనుగుపాడులో స్వస్థ్ నారీ సశక్తి పరివార్ అభియాన్ వైద్య శిబిరంలో నుదురుపాడు వైద్యాధికారిణి డాక్టర్ సబీనా బేగం శుక్రవారం 187 మందికి పరీక్షలు నిర్వహించారు.

● తుళ్లూరు: మండల పరిధిలోని శాఖమూరులో శుక్రూరం స్వస్థ్ నారీ - స్వశక్తి పరివార్ కార్యక్రమం పీహెచ్‌సీ సిబ్బంది నిర్వహించారు. బూత్ కన్వీనర్ వలపర్ల విజేంద్రరావు, నాయకులు దాసు, సాంబయ్య, మెడికల్ ఆఫీసర్లు, ఏఎన్ఎంలు, గ్రామ సచివాయ సిబ్బంది పాల్గొన్నారు.



పొనుగుపాడులో జరిగిన ఆరోగ్య శిబిరంలో రోగులను పరీక్షిస్తున్న డాక్టర్ సబీనా బేగం

● మంగళగిరి సిటీ: ఎర్రబాలెం గ్రామంలోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య మాట్లాడుతూ యూపీహెచ్‌సీలో ఎయిమ్స్ వైద్యులు, గుంటూరు ప్రభుత్వ వైద్యశాల వైద్యులు అందుబాటులో వుండి వైద్య సేవలు అందిస్తారని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో అమరావతి జేఏసీ నేత ఆకుల ఉమామహేశ్వరరావు, టీడీపీ గ్రామ అధ్యక్షుడు నీలం అంకారావు, ఎ.పానకాలరావు, జి.రంగారావు, యూపీహెచ్‌సీ వైద్యాధికారిణి వసుంధర, వైద్యుల బృందం వి.కృష్ణ, ఆర్.చంద్రం, టీ.పూజిత, కే.వినయ్‌కుమార్, ఎస్‌కే ఆరీఫా, ఎస్‌కే ఆయేషా, వి.బాలకృష్ణ, బి.ప్రేమ్ చంద్, టీ.మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

ఎడ్యూస్కిల్స్‌లో కేఎల్‌యూకు 4వ ర్యాంక్

తాడేపల్లి, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): ఆలిండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఏఐసీటీఈ) 2025 సంవత్సరానికి అత్యుత్తమ ర్యాంక్‌లను ప్రకటించింది. ఉన్నత విద్యలో అగ్రశ్రేణి సంస్థ కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ, కేఎల్‌హెచ్ హైదరాబాద్ క్యాంపస్‌లు జాతీయ స్థాయిలో ఆలిండియా 4వ ర్యాంక్‌ను సొంతం చేసుకున్నాయి. ఈ ర్యాంక్‌తోపాటు కేఎల్‌యూ ఎంతో ప్రతిష్ఠాత్మకమైన పలు అవార్డులు సొంతం చేసుకుందని స్కిల్ డెవలప్‌మెంట్ డీన్ శ్రీనాథ్ వెల్లడించారు. ఈ నెల 17 నుంచి 19 వరకు సిమ్లాలో జరిగిన ఏఐసీటీఈ ఎడ్యూస్కిల్స్ అవార్డులు 2025 సంవత్సరంలో ఏఐసీటీఈ ప్రతినిధులు ప్రకటించారు. జాతీయ ర్యాంకింగ్ గుర్తింపును సాధించడంతోపాటు ఏఐసీటీఈ ఎడ్యూస్కిల్స్ పనితీరు సూచిక 2025లో అఖిలభారత ర్యాంక్ అవార్డులు 2025, సౌత్ సెంట్రల్ జోన్‌లో ఉత్తమ పనితీరు కనపరిచే విశ్వవిద్యాలయంగా కేఎల్‌యూ వడ్డేశ్వరం క్యాంపస్, కేఎల్‌హెచ్ హైదరాబాద్ అవార్డులు సాధించిందని స్కిల్ డెవలప్‌మెంట్ డీన్ డాక్టర్ శ్రీనాథ్ తెలిపారు. ఈ అవార్డులు కేఎల్‌యూ నిబద్ధతకు నిదర్శనమని చాన్సలర్ కోనేరు సత్యనారాయణ అన్నారు. కార్యక్రమంలో వీసీ డాక్టర్ సారధివర్మ, ప్రోవీసీలు డాక్టర్ ప్రసాద్, వెంకట్రామ్, రాజశేఖరరావు, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, అని విభాగాల డీన్‌లు, డైరెక్టర్లు, ప్రిన్సిపాల్స్ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

పంచాయతీలకు ఆదాయం సమకూర్చుకోవాలి

● ఈవోపీఆర్డీ వర్ధిని

పెదనందిపాడు, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): పంచాయతీలకు ఆదాయ వనరులు సమకూర్చుకోవాలని ఈవోపీఆర్డీ వర్ధిని అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం కార్యదర్శులు, సర్పంచ్, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయతీల్లో ఆదాయ వనరులు ఎలా సమకూర్చుకునేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా పనిచేయాల్సిన అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ స్వామిరెడ్డి, ఆయా గ్రామ సర్పంచ్‌లు, కార్యదర్శులు నాగయ్య, శ్వేత, అపర్ణ, సంపత్, కె రాజేష్, ఈఏలు తదితరులు పాల్గొన్నారు. ● కాకుమాను: మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం పంచాయతీ సర్పంచ్‌లు, కార్యదర్శులకు పంచాయతీల ఆదాయ వనరుల పెంపుపై (ఓఎస్ఆర్) శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఓఎస్ఆర్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ రవికుమార్, కార్యదర్శులు శివ ప్రసాద్, శ్రీనివాసరావు, రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు కొర్రపాడు విద్యార్థి ఎంపిక

మేడికొండూరు సెప్టెంబర్ 19(ఆంధ్రజ్యోతి): పలనాడు జిల్లా నందిగామలో ఉమ్మడి గుంటూరు జిల్లా స్కూల్ గేమ్స్ ఆధ్వర్యంలో జరిగిన అండర్ అండర్ 19 బాల, బాలికల ఫుట్ బాల్ పోటీలలో కొర్రపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడాకారులు ప్రతిభ కనబరిచి జిల్లా జట్టుకు ఎంపియ్యారని పాఠశాల వ్యాయమ ఉపాధ్యాయులు కడియం జయరావు శుక్రవారం తెలిపారు. అండర్ 19 బాలుర విభాగంలో చరణ్, నవీన్‌లు ఎంపిక కాగా బాలికల విభాగంలో పూజిత, సాహితీ, దివ్య, ఎంపికయ్యారని తెలిపారు. ఎంపికైన వారు కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు.

సౌరభ్ గౌర్‌కు చిల్లపల్లి అభినందనలు



సౌరభ్ గౌర్‌ను కలిసిన చిల్లపల్లి శ్రీనివాసరావు

మంగళగిరి, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): ఏపీ వైద్య, ఆరోగ్య శాఖ ప్రధాన కార్యదర్శిగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన సౌరభ్ గౌర్‌ను ఏపీఎంఎస్ఐడీసీ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు శుక్రవారం ఏపీ సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. రాష్ట్ర ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపడుతున్న అనేక అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. మంగళగిరి, పిఠాపురంలో నిర్మాణంలో వున్న వంద పడకల ఆస్పత్రులు, పీపీపీ మోడల్ ద్వారా నిర్మించనున్న మెడికల్ కాలేజీలు, ఏపీఎంఎస్ఐడీసీ ద్వారా మందులు, వైద్య పరికరాల సరఫరా, ఎన్టీఆర్ వైద్యసేవల నిర్వహణపై కూడా ఈ సందర్భంగా చర్చించినట్లు చిల్లపల్లి తెలిపారు.

154 జీవోను అమలు చేయాలి: వీఆర్వోల సంఘం నేతల వినతి

మేడికొండూరు సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): 154 జీవోను అమలు చేయాలని వీఆర్వోల సంఘం నేతలు శుక్రవారం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాను కలసి వినతి పత్రం అందజేసినట్లు ఏపీ డైరెక్ట్ రిక్రూట్మెంట్ గ్రేడ్ 2 వీఆర్వోల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.వెంకటేష్ పేరేచర్లలో తెలిపారు. వీఆర్వో గ్రేడ్ 1 నుంచి సీనియర్ అసిస్టెంట్‌లుగా ప్రమోషన్ పొంది నిర్ణీత గడువులోగా డిపార్ట్మెంట్ టెస్టులు పాస్ కాని వారిని రివర్షన్ చేసి తదుపరి సీనియారిటీ జాబితాలో ఉన్న వారికి ప్రమోషన్‌లు కల్పించి వీఆర్వో గ్రేడ్ 2 నుంచి వీఆర్వో గ్రేడ్ 1 లుగా ప్రమోషన్ కల్పించాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.

రాష్ట్రస్థాయి బీచ్ వాలీబాల్ పోటీలకు రేవేంద్రపాడు విద్యార్థి ఎంపిక

దుగ్గిరాల, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి బీచ్ వాలీబాల్ పోటీలకు రేవేంద్రపాడు విద్యార్థి ఎంపికైనట్లు హెచ్ఎం టీవీ కృష్ణారావు తెలిపారు. బాపట్ల జిల్లా ముత్తాయిపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో జరిగిన ఉమ్మడి గుంటూరు జిల్లాల బీచ్ వాలీబాల్ చాంపియన్ పోటీల్లో అండర్-14 జట్టులో రేవేంద్రపాడు హైస్కూల్ తొమ్మిదో తరగతి విద్యార్థి టీ. చంద్రశేఖర్ రాష్ట్రస్థాయి జట్టులో స్థానం సంపాదించాడు. అక్టోబరు 6న రాష్ట్రస్థాయి బీచ్ వాలీబాల్ పోటీల్లో పాల్గొననున్నాడు.


ఘనంగా కిరణ్‌చంద్ జన్మదిన వేడుకలు



పెదవడ్లపూడిలో కేకు కట్ చేస్తున్న టీడీపీ నాయకులు

మంగళగిరి, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): మంగళగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జవ్వాది కిరణ్‌చంద్ జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జేకేసీ యూత్ ఆధ్వర్యంలో పెదవడ్లపూడి శివాలయం సెంటరు, పెద్ద బావి సెంటర్లలో కేకు కట్ చేసి కిరణ్‌చంద్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ టీడీపీ అధ్యక్షుడు యేళ్ల శివరామయ్య, నేతలు మాదల రమేష్‌బాబు, కొడవలి ఆనంద్, మొద్దుకూరి రమేష్‌బాబు, జాలాది సందీప్, కంచర్ల బద్రి, మీనుగుల వెంకటేష్, గుడిమెట్ల మరియదాసు, షేక్ బాజీవలి, కఠారి సాంబయ్య, కొండూరు నరేంద్ర, కట్టా దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

చిర్రావూరు మాజీ సర్పంచ్ మృతి



ధనేకుల నాగేశ్వరరావు

తాడేపల్లి, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): తాడేపల్లి మండలం చిర్రావూరు గ్రామ సర్పంచ్ మాజీ ఎంపీటీసీ ధనేకుల నాగేశ్వరరావు (బాబు) గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయనకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. గ్రామ అభివృద్ధికి ధనేకుల నాగేశ్వరరావు విశేష కృషి చేశారు. ధనేకుల నాగేశ్వరరావు పెద్ద కుమారుడు ధనేకుల బ్రహ్మానందరావు కూడా ఎంపీటీసీగా పనిచేశారు. నాగేశ్వరరావుకు గ్రామ టీడీపీ అధ్యక్షుడు కాసరగడ్డ శ్రీనివాసరావు, ఇప్పటం పీఏసీఎస్ అధ్యక్షుడు పోకల బాపయ్య, మండల టీడీపీ అధ్యక్షుడు దాసరి కృష్ణ, గుండిమెడ టీడీపీ నాయకుడు చిగురుపాటి సుబ్బారావు, కొమ్మారెడ్డి బుజ్జి, తెలుగురైతు జిల్లా అధ్యక్షుడు కళ్లం రాజశేఖర్‌రెడ్డి, సీపీఐ నేత ముసునూరు సుహాస్, సీపీఎం నేత పల్లె కృష్ణ, శివనాగేశ్వరరావు, పల్లపాటి సుబ్బారావు, పోకల శంకరరావు, మేడూరి పాములు, తాడేకోరు యేసుబాబు, చల్లపల్లి ప్రేమ్‌నాథ్, కొండయ్య, తదితరులు నివాళులర్పించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు శ్రీనివాస విద్యార్థులు

పెదనందిపాడు, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని నాగులపాడులోని శ్రీనివాసా సీబీఎస్ఈ పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు తంగట పోటీల్లో రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ శాంతకుమారి శుక్రవారం తెలిపారు. పల్నాడు జిల్లా చిలకలూరిపేట ఏఎంజీ పాఠశాలలో జరిగిన జిల్లాస్థాయి అండర్ 17 విభాగంలో 9వ తరగతి విద్యార్థి కె లక్ష్మీప్రియ, టి సంతోష్‌లు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు.

రెండు సెంట్ల స్థలం ఇవ్వాలి

● సీపీఎం జిల్లా కార్యదర్శి వై నేతాజి

తాడేపల్లి టౌన్, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): తాడేపల్లి పోలకంపాడు గుంటూరు ఛానల్ హెడ్ రెగ్యులేటర్ దగ్గర నివాసం ఉంటున్న పుష్కర కాలనీ పేదలకు ఇప్పుడు ఉంటున్న స్థలాలను రెగ్యులరైజ్ చేయడంతో పాటు మంత్రి నారా లోకేశ్ ఇచ్చిన హామీ మేరకు రెండు సెంట్ల స్థలం ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వై నేతాజీ డిమాండ్ చేశారు. శుక్రవారం సాయంత్రం సీపీఎం పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో సీపీఎం నేతలు దొంతిరెడ్డి శ్రీనివాసకుమారి, ఎస్.గిరిజ, కె.మేరి, స్థానికులు రోజా సోమేశ్వరి, దుర్గ రమాదేవి, మల్లేశ్వరి పద్మ, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

కాకుమాను, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు ఎత్తు, బరువు, కొలతలు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎంఈవో కెన్నడీ మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యంపై జాగ్రత్తలు పాటించాలన్నారు. కార్యక్రమంలో ఎంఈవో-2 కొల్లి విజయభాస్కరరావు, ఏఎన్ఎంలు సుజాత, నాగరాజు, సీతామహాలక్ష్మి, సామ్రాజ్యం తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్‌లో తెనాలి సబ్‌కలెక్టర్, డీఆర్‌వోతో సమావేశమైన కలెక్టర్ తమీమ్ అన్సారియా

భూములపై నివేదిక సమర్పించాలి

● కలెక్టర్ తమీమ్ అన్సారియా

గుంటూరు, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): మంగళగిరి నియోజకవర్గంలో భూములపై పూర్తి వివరాలతో నివేదిక సమర్పించాలని కలెక్టర్ తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. ప్రతిపాదిత ప్రాజెక్టులు, కొత్త ప్రాజెక్టులకు అవకాశాలు ఉన్నాయని అందుకు ప్రభుత్వ, ప్రైవేటు, దేవదాయ, వక్ఫ్, ఆక్రమణలకు గురైన, అభ్యంతరాలు కలిగిన భూములపై నివేదిక అందజేయాలన్నారు. కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం సంబంధిత అధికారులతో కలెక్టర్ అన్సారియా సమీక్షించారు. సీఆర్‌డీఏకు ప్రతిపాదిత రైల్వేలైన్ వంటి అంశాలను విశ్లేషించాలని సూచించారు. మంగళగిరి రహదారి భూముల వివరాలను కూడా పొందుపరచాలని ఆమె ఆదేశించారు. సమావేశంలో తెనాలి సబ్ కలెక్టర్ సంజన సింహా, జిల్లా రెవెన్యూ అధికారి ఎస్ఎస్‌కే ఖాజావలి, జిల్లా పంచాయతీ అధికారి బీవీ నాగసాయి కుమార్, టిడ్కో పర్యవేక్షక ఇంజనీర్ ఉమా శంకరశాస్త్రి, మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ అధికారులు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

సీఆర్‌డీఏ అధికారులకు అర్జీలు



తుళ్లూరు సీఆర్డీఏ కార్యాలయంలో అధికారులకు సమస్యలపై అర్జీలు అందజేస్తున్న రైతులు

తుళ్లూరు, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): రాజధాని అమరావతిలో రైతులు, రైతు కూలీల సమస్యల పరిష్కారం కోసం తుళ్లూరులోని సీఆర్‌డీఏ కార్యాలయంలో శుక్రవారం గ్రీవెన్స్ డే నిర్వహించారు. పలువురు రాజధాని ప్రాంతవాసులు, రైతు కూలీలు అర్జీలను తమ ప్రాంత కాంపిటెంట్ అథారిటీ అధికారులైన సీఆర్‌డీఏ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లకు అందజేశారు. ప్రతి శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరిగే గ్రీవెన్స్ డేను రైతులు, రాజధాని ప్రాంతవాసులు వినియోగించుకోవాలని సీఆర్‌డీఏ అధికారులు కోరారు. గ్రీవెన్స్ డేలో 28 ఫిర్యాదులు వచ్చాయి. అవి అమరావతిలో భూమి వ్యవహారాలపై 23, డెవలప్‌మెంట్ ప్రమోషన్ 3, జాతీయ రహదారులపై రెండు ఉన్నాయి. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు బి.శ్రీనివాస నాయక్, జి.రవీందర్, జి.భీమారావు, ఎం.శేషిరెడ్డి, ఏజీ చిన్నికృష్ణ, పి.పద్మావతి, కేఎస్ భాగ్యరేఖ, సీర్‌డీఏ సామాజిక సంక్షేమ విభాగ డీసీడీవో బొర్రా శ్రీనివాసరావు, డెవలప్‌మెంట్ ప్రమోషన్ విభాగ జోనల్ జాయింట్ డైరెక్టర్ సీహెచ్. మధుసూధనరావు, తహసీల్దార్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమబాట

● యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నక్కా వెంకటేశ్వర్లు

పెదనందిపాడు,సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమబాట పడతామని యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నక్కా వెంకటేశ్వర్లు అన్నారు. ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం రణభేరి జాత ప్రచారం పెదనందిపాడుకు చేరుకుంది. యూటీఎఫ్ సంఘ ఉపాధ్యాయులు, ప్రజాసంఘాల నాయకులు ద్విచక్ర వాహనాలపై ర్యాలీ నిర్వహించారు. అనంతరం జిల్లా పరిషత్ పాఠశాలలో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ సెప్టెంబరు 25న గుంటూరులో జరిగే రాష్ట్ర చైతన్య సదస్సుకు ఉపాధ్యాయులు పెద్దసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కుసుమకుమారి, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యర్శులు రాజశేఖర్, ఎం కళాధర్, వివిధ సంఘ నాయకులు పాణిరెడ్డి, దొప్పలపూడి రమేష్‌బాబు, కొత్త వెంకట శివరావు, జంపని రామారావు తదితరులు పాల్గొన్నారు.

22న కౌలు రైతుల చలో అసెంబ్లీ

ఫిరంగిపురం, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 22వ తేదీన విజయవాడ నుంచి చలో అసెంబ్లీ కార్యక్రమానికి రాష్ట్ర కౌలు రైతు సంఘం పిలుపు ఇచ్చిందని జిల్లా కౌలు రైతు సంఘం అధ్యక్షుడు బొట్ల రామకృష్ణ శుక్రవారం తెలిపారు. తక్కెళ్లపాడులోని కౌలు రైతులతో ఆయన సమావేశమై చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



తెనాలి వార్తలు

◆ తెనాలి ◆ పొన్నూరు

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్రదించండి 99854 11227 99854 02292

రేపు ఆంజనేయ యోగ సభ్యుల సామూహిక రక్తదానం

తెనాలి అర్బన్, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి) : శ్రీ ఆంజనేయ ధ్యాన యోగ మండలి ఆధ్వర్యంలో సభ్యులతో సామూహిక రక్తదాన శిబిరం నిర్వహిస్తామని కిషోర్ గురూజీ తెలిపారు. 400 యోగ శిబిరాలు పూర్తయిన సందర్భంగా మారీసుపేటలోని శివాలయం కల్యాణ మండపంలో ఆత్మధ్యాన శిక్షణ, యోగాసన ప్రదర్శన, పేదలకు దుస్తులు పంపిణీ, కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. ఈ శిబిరంలో రెండవ జూనియర్ సివిల్ జడ్జి రాజశేఖర్ పాల్గొంటారని యోగ అభిమానులంతా హాజరుకావాలని కోరారు.

అక్రమ కట్టడాలపై కఠిన చర్యలు

● మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్


విలేకర్లతో మాట్లాడుతున్న కమిషనర్ శ్రీకాంత్

తెనాలి అర్బన్, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి) : బిల్డింగ్ బైలా అతిక్రమించి నిర్మించే అక్రమ కట్టడాలపై కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ, ఈ నెల 17న మున్సిపల్ శాఖామంత్రి, ప్రిన్సిపల్ కార్యదర్శి, ఉన్నతాధికారులు విడివిడిగా వీడియో కాన్ఫరెన్స్ జరిపారని చెప్పారు. ఆగస్టు 31 తరువాత నిర్మించే ప్రతి కట్టడంపై శాటిలైట్ చిత్రాలను తీసుకుంటారని, అక్రమంగా నిర్మాణమని తేలితే టౌన్ ప్లానింగ్ అధికారిని ఎ-1గా, మున్సిపల్ కమిషనర్‌ను ఎ-2గాను బాధ్యులను చేసి చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ప్రజలు బిల్డింగ్ బైలా ప్రకారం ఎన్ని అంతస్తులకు అయితే అనుమతులు తీసుకున్నారో అంతవరకే నిర్మించాలని, అక్రమ కట్టడమని తేలితే ఇబ్బందులు పడతారని స్పష్టం చేశారు. భవన నిర్మాణాలలో ఉదాసీన వైఖరితో వ్యవహరిస్తే తమ ఉద్యోగాలు పోవడం ఖాయమని అధికారులు స్పష్టం చేశారని, నిబంధనలు అతిక్రమించకుండా ప్రజలు భవనాలు నిర్మించుకోవాలని కోరారు.


జ్ఞాపిక అందజేస్తున్న వీవీఐటీ యూనివర్సిటీ అధ్యాపకులు

వీవీఐటీయూలో ఎక్సోషియా-2కే25 సాంకేతిక సదస్సు

పెదకాకాని, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి) : వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నలాజికల్ యూనివర్శిటీలోని ఇనిస్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ ఇండియా విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో నిర్వహించనున్న జాతీయ స్థాయి సాంకేతిక సదస్సు ఎక్సోషియా-2కే 25 సాంకేతిక వేడుకలను ప్రముఖ ఈవి సంస్థ ఐజెడ్బీ ఆటోస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు ఎం.సత్యనారాయణ ప్రసాద్ శుక్రవారం ప్రారంభించారు. రెండురోజులపాటు జరగనున్న ఈ సదస్సులో సర్క్యూట్ కార్నివాల్, వాటి- ఏ-ఫైట్, కోడ్ బ్రేకర్స్, ఎలిమినేటర్స్ ఎరీనా, ప్రాజెక్ట్ ఎక్సో వంటి సాంకేతిక పోటీలు నిర్వహించనున్నారు. ఈ వేడుకలకు వివిధ సాంకేతిక కళాశాలల నుంచి 800 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యనారాయణ ప్రసాద్ మాట్లాడుతూ ఎలక్ట్రికల్ వెహికల్స్ రంగంలో విస్తృత అవకాశాలు ఉన్నాయని, పారిశ్రామిక అవసరాలకు తగ్గట్టు విద్యార్థులు సన్నద్ధం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వీవీఐటీయూ రిజిస్ట్రార్ వై.మల్లికార్జునరెడ్డి, అకడమిక్ డీన్ కె.గిరిబాబు, ఈఈఈ విభాగాధిపతి ఏవీ నరేష్ బాబు, సంధానకర్త సీహెచ్ నాగసాయి కళ్యాణ్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఏటీ అండ్ టీ ల్యాబ్స్ ప్రీ ప్లేస్మెంట్ టాక్

వీవీఐటీయూలో ప్రముఖ టెలికమ్యూనికేషన్స్ కంపెనీ ఏటీ అండ్ టీ ల్యాబ్స్ నియామక ప్రక్రియకు ముందు క్యాంపస్‌లో జరుగు ప్రీ ప్లేస్మెంట్ టాక్, ఇంటరాక్షన్, ఇన్ఫర్మేటివ్ ఇంటరాక్షన్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తలుగా ఏటీ అండ్ టీ ల్యాబ్స్ టాలెంట్ అక్విజిషన్ డైరెక్టర్ పద్మజా శ్రీరామ్, సీనియర్ స్పెషలిస్ట్ గోపీనాథ్ సంగరాజు పాల్గొన్నారు. విద్యార్థులకు ఏటీ అండ్ టీ ప్రతినిధులు కెరీర్ అవకాశాలు, ఇంటర్న్‌షిప్, ఎంట్రీ లెవెల్ స్థానాలు, కెరియర్ మార్గాలను వివరించారు. ఏటీ అండ్ టీ టాలెంట్ అక్విజిషన్ డైరెక్టర్ పద్మజా శ్రీరామ్ మాట్లాడుతూ వేగంగా మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థులు తక్షణం అనుసరించగలగాలన్నారు. వీవీఐటీయూ రిజిస్ట్రార్ వై.మల్లికార్జునరెడ్డి, సీఎస్ఈ విభాగాధిపతి వి.రామచంద్రన్, సీఎస్ఎం విభాగాధిపతి కె.సురేష్, కెరీర్ డెవలప్మెంట్ సెంటర్ సభ్యులు పాల్గొన్నారు.

మెడికల్ కళాశాలల విధానంపై ఏఐఎస్ఎఫ్ నిరసన

తెనాలి అర్బన్, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి) : మెడికల్ కళాశాలల నిర్మాణంలో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానంపై ఏఐఎస్ఎఫ్ కార్యకర్తలు నిరసన తెలిపారు. స్థానిక శివాజీ చౌక్‌లో శుక్రవారం జిల్లా అధ్యక్షుడు జి.శివనాగరాజు మాట్లాడుతూ, పీపీపీ పద్ధతిలో నిర్మాణం చేయాలనే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విధానం కారణంగా ప్రతిభ కలిగిన విద్యార్థులు మెడిసిన్ విద్యకు దూరం అవుతారని చెప్పారు. 50 శాతం సీట్లు బీసీ కేటగిరిలకు పోవడం వలన రూ.లక్షలు చెల్లించలేక సామాన్యులపై భారం పడుతుందన్నారు. యువగళం పాదయాత్రలో మంత్రి లోకేశ్ 107, 108 జీవోలను రద్దు చేస్తామని హామీ ఇచ్చారని, తక్షణమే స్పందించాలన్నారు. కార్యక్రమంలో మద్దినేని కిరణ్‌బాబు, బాలస్వామి, రవి, యశ్వంత్, తేజ, దుర్గ, కృష్ణ పాల్గొన్నారు.


శివాజీ చౌక్‌లో ప్రదర్శన చేస్తున్న ఏఐఎస్ఎఫ్ కార్యకర్తలు

ఓటర్ల జాబితా రూపకల్పనపై వీడియో కాన్ఫరెన్స్

తెనాలి అర్బన్, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి) : ఓటర్ల జాబితాను సమగ్రంగా రూపొందించేందుకు రెవెన్యూ, మున్సిపల్ యంత్రాంగం సన్నద్ధం కావాలనే అంశంపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన కాన్ఫరెన్స్‌లో ఎన్నికల కమిషన్ అధికారులు స్థానిక యంత్రాంగానికి దిశా నిర్దేశం చేశారు. నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ స్టేషన్‌లను పరిశీలించడం, నిబంధనలకు అనుగుణంగా ఉన్నదీ లేనిదీ చూడాలన్నారు. అన్ని వార్డులలో ఓటర్ల జాబితాలలో మార్పులు, చేర్పులు, సమగ్రంగా రూపొందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, తహసీల్దార్ కేవీ గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

దోమల నివారణపై అవగాహన


ర్యాలీలో పాల్గొన్న వైద్య సిబ్బంది

తెనాలి అర్బన్, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని మారీసుపేట, పినపాడు, శాంతినగర్‌లో శుక్రవారం దోమల నివారణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మలేరియా అధికారి ప్రభాకర రెడ్డి మాట్లాడుతూ, ఇళ్ల పరిసరాలలో నీటి నిల్వలు ఉంటే దోమల లార్వా పెరుగుతుందని చెప్పారు. ప్రతి వారం నీటిని నింపుకునే పాత్రలను శుభ్రం చేసుకోవాలన్నారు. ఫ్రిజ్‌లు, కూలర్లు తదితర వస్తువులలో దోమలు వృద్ధి చెందుతాయని, నిత్యం పరిశీలించి శుభ్రం చేసుకోవాలన్నారు. దోమల వ్యాప్తిని అరికడితే వ్యాధులు ప్రబలవని, ప్రతి ఒక్కరూ దోమతెరలు వినియోగించాలని, కాల్వల్లో వ్యర్థాలు వేయకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమాకాంత్, బాలచంద్రమౌళి, పున్నారెడ్డి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఉన్నత విద్యా మండలి ఉపాధ్యక్షులకు అభినందనలు

ఏఎన్‌యూ సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ఉన్నత విద్యా మండలి నూతన ఉపాధ్యక్షులుగా బాధ్యతలు బాధ్యతలు స్వీకరించిన ఆచార్య ఎస్.విజయ భాస్కరరావు, ఆచార్య కె.రత్న షీలామణిని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ పరీక్షల సర్వ నియంత్రణ అధికారి ఆలపాటి శివప్రసాదరావు గౌరవ పూర్వకంగా శుక్రవారం కలసి అభినందించారు. ఆయన మాట్లాడుతూ ఉన్నత విద్యా మండలి వర్సిటీలోని విద్యార్థులకు ఉన్నతమైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఏఎన్‌యూ కీర్తి ప్రతిష్టలు ఇనుమడింపచేసేలా వ్యవహరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వర్శిటీ ఏసీ వెంకటేశ్వర్లు, నోడల్ ఆఫీసర్ రెడ్డి ప్రకాష్, కె.శ్రీనివాసరావు, వై.రాధాకృష్ణ, ఎన్.తాతయ్య పాల్గొని ఆచార్య ఎస్ విజయభాస్కరరావు, ఆచార్య కె రత్న షీలా మణులకు శుభాకాంక్షలు తెలిపారు.

ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలి

● యూటీఎఫ్ రణభేరిలో రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వర్లు



రణభేరిలో పాల్గొన్న ఉపాధ్యాయులు

తెనాలి అర్బన్, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి) : విద్యారంగంలో ఏ సమస్యకు చెప్పుకోదగ్గ పరిష్కారం లభించలేదని, పైగా సమాజంలో ఉపాధ్యాయులను దోషులుగా చిత్రీకరించే పని చేస్తున్నారని యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నక్కా వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక శివాజీ చౌక్‌లో శుక్రవారం యూటీఎఫ్ రణభేరి కార్యక్రమం నిర్వహించారు. ఈ నెల 15 నుంచి 19 వరకు విద్యారంగ సమస్యలపై రణభేరి చేపట్టామన్నారు. ఉమ్మడి సర్వీస్ రూల్స్ పరిష్కారం లేకపోవడంతో విద్యా వ్యవస్థ బలహీనపడుతుందని, విద్యాహక్కు చట్టం, ప్రపంచ బ్యాంకు విధానాల పేరిట విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారని, నాణ్యమైన విద్యా విధానం అందిస్తామని, విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు తరలి పోయేలా చేస్తున్నారని ఆరోపించారు. మెగా పేరెంట్స్ మీటింగ్, ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్, స్వచ్ఛాంధ్ర అంటూ ఊపిరి సలపని కార్యక్రమాలు అమలు చేస్తూ బోధనకు దూరం చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తున్నా పేరుకుపోయిన వేల కోట్ల రూపాయల బకాయిలకు మోక్షం కలుగలేదని, కనీసం ఒక డీఏ కూడా ఇవ్వలేకపోయారని, పీఆర్సీ ఏర్పాటు చేయలేకపోతున్నారని చెప్పారు. ఉపాధ్యాయులను ఉద్యమానికి సన్నద్ధం చేసి ఈనెల 25న విజయవాడలో వేలాది మందితో బహిరంగ సభ నిర్వహించి సమస్యల పరిష్కారానికి అల్టిమేటం ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మనోహర్, హనుమంతరావు, రాజశేఖర్, కళాధర్, నాగమణి, దేవి, మల్లేశ్వరరావు, సాంబశివరావు, కేదార్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.

పొన్నూరులో...

పొన్నూరు టౌన్, సెప్టెంబరు, 19(ఆంధ్రజ్యోతి) : ఉపాధ్యాయ సమస్యలపై ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నక్కా వెంకటేశ్వర్లు అన్నారు. పొన్నూరు పట్టణంలో ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం రణభేరి జాత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ సంఘ ఉపాధ్యాయులు ద్విచక్ర వాహనాలపై పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రపంచ బ్యాంకు సంస్కరణలకు ప్రభుత్వం దాసోహం అయ్యిందని ఆరోపించారు. విద్యాహక్కు చట్టం ప్రపంచ బ్యాంకు సాల్ట్ పథకం అమలు పేరుతో అనేక ప్రైమరీ పాఠశాలలను సింగిల్ టీచర్స్ స్కూల్స్‌గా మార్చారని, హైస్కూళ్లను కూడా సింగిల్ సబ్జెక్ట్ స్కూల్స్‌గా మారుస్తున్నారని ఆరోపించారు. అంతర్ జిల్లాల బదిలీలు అవకాశం ఇచ్చినట్లే చేసి భార్యా భర్తలు ఒకే గ్రామంలో పనిచేయలేని పరిస్థితులు కల్పించారని ఆరోపించారు. ట్రైబల్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలేదన్నారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు పి ప్రేమ్ కుమార్, దొంతినేని సాయికృష్ణ, జేవీడీ నాయక్, నాగేశ్వరిదేవి, ఉష, సౌరిరాణి, రవిబాబు, హనుమంతరావు, టీవీ శ్రీనివాసరావు, గయాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.


సభ్యత్వ నమోదు చేస్తున్న ఎన్జీవో యూనిట్ అధ్యక్షుడు మల్లికార్జునరావు

ఎన్జీవో యూనిట్ సభ్యత్వ నమోదు

తెనాలి అర్బన్, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి) : తెనాలి తాలూకా ఎన్జీవో యూనిట్ సభ్యత్వ నమోదును శుక్రవారం చేపట్టారు. స్థానిక జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో వైద్యులు, సిబ్బంది చేత సభ్యత్వాన్ని తెనాలి యూనిట్ అధ్యక్షుడు మన్నె మల్లికార్జునరావు చేర్పించారు. యూనియన్‌లో ప్రతి ఒక్కరూ చేరాలని, ఏ సమస్యలు ఉన్నా సంఘం దృష్టికి తేవాలని కోరారు. తెనాలి ఎన్జీవో యూనిట్ ఆధ్వర్యంలో కల్యాణ మండపం నిర్మించి అభివృద్ధి చేయడం జరిగిందని, కీలకమైన ప్రాంతంలో ఉన్న కల్యాణ మండపాన్ని ప్రతి సభ్యుడు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు నాంచారయ్య, సుజాత, శ్యాం తదితరులు పాల్గొన్నారు.


గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎంపీడీవో దీప్తి

కొలకలూరులో డ్రెయిన్ల నిర్మాణంలో ఆలస్యం తగదు

తెనాలి అర్బన్, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి) : రూరల్ మండలం కొలకలూరులో డ్రెయిన్ల నిర్మాణంలో ఆలస్యం తగదని గ్రామస్థులు చెప్పారు. మ్యాజిక్ డ్రెయిన్ల నిర్మాణంలో జరుగుతున్న జాప్యం కారణంగా వర్షాకాలంలో వర్షపు నీరుపోక పల్లపు ప్రాంతాలన్నీ జలమయం అవుతున్నాయని ఎంపీడీవో అత్తోట దీప్తి ఎదుట గ్రామస్థులు వాపోయారు. శుక్రవారం గ్రామంలోని డ్రెయిన్ల నిర్మాణం జరుగుతున్న ప్రాంతాన్ని ఆమె పరిశీలించారు. వరుసగా పడుతున్న వర్షాల కారణంగా నిర్మాణం వేగంగా జరగడం లేదని, వర్షాలు లేకుంటే త్వరితగతిన నిర్మాణం పూర్తి చేస్తామని, ప్రజలు సహకరించాలని కోరారు.

హేతువాది ధర్మారావు జయంతి

తెనాలి అర్బన్, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి) : రచయిత, హేతువాది తాపీ ధర్మారావు జయంతి శుక్రవారం నాజరుపేటలో నిర్వహించారు. సత్యం శివం సుందరం సంస్థ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన జయంతిని ప్రభుత్వం తెలుగు మాధ్యమాల దినోత్సవంగా ప్రకటించడం సంతోషకరమన్నారు. జర్నలిస్టు గోపిచంద్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తన్నీరు శివశంకర్, రవికుమార్, కళ్యాణ్, సుబ్రహ్మణ్యం, హనుమంతరావు, మణికంఠ, విజయసారధి పాల్గొన్నారు.

ఇస్కఫ్ హాలులో...

గాంధీనగర్‌లోని ఇస్కఫ్ హాలులో రచయిత తాపీ ధర్మారావు జయంతి నిర్వహించారు. బొల్లిముంత కృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంవీ రఘునాధరావు, కనపర్తి బెన్‌హర్, లక్ష్మణరావు, శ్రీదేవి తదితరులు ధర్మారావు సాహిత్య సేవలను గుర్తు చేస్తున్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలు విడనాడాలి

తెనాలి అర్బన్, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు విడనాడాలని రైల్వే మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం రైల్వేస్టేషన్ వద్ద ఆందోళన చేశారు. కార్యదర్శి రవిబాబు మాట్లాడుతూ, పే రివిజన్ కమిషన్ ఏర్పాటులో జాప్యం చేయడం తగదన్నారు. వెంటనే కమిషన్ ఏర్పాటు చేయని పక్షంలో పోరాటం ఉధృతం చేస్తామన్నారు. సంఘ నాయకులు నరేష్ మాట్లాడుతూ, కమిషన్ ఏర్పాటు చేసే వరకు ఉద్యమం చేస్తామన్నారు. అన్ని శాఖల కార్మికులు పాల్గొన్నారు.

పోలీసుల మంటూ దౌర్జన్యం చేశారని ఫిర్యాదు

తెనాలి క్రైం, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): పోలీసు డిపార్ట్‌మెంట్‌కు చెందిన వ్యక్తులమంటూ దౌర్జన్యం చేసి డబ్బులు డిమాండ్ చేశారని అందిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు రూరల్ పోలీసులు తెలిపారు. మండలంలోని అంగలకుదురు గ్రామంలో నివసించే ముసునూరి అనంతపద్మారావు వద్దకు గురువారం అదే గ్రామానికి చెందిన గోపాల్, అతడి ఇద్దరి స్నేహితులు కలిసి వచ్చి తాము పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో పని చేస్తున్నామని బెదిరించి అతడిపై దౌర్జన్యం చేసి డబ్బులు డిమాండ్ చేశారని బాధితుడు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఆనంద్ పేర్కొన్నారు.

20 బస్తాల రేషన్ బియ్యం స్వాధీనం

పొన్నూరు టౌన్, సెప్టెంబరు, 19 (ఆంధ్రజ్యోతి) : అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని శుక్రవారం అర్బన్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ శ్రీహరి కథనం ప్రకారం తెల్లవారుజామున ఆటోలో 20 బస్తాల రేషన్ బియ్యం తరలిస్తుండగా వాహన డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

రిజిస్ట్రేషన్‌లో వచ్చిన మార్పులను సవరణ చేయాలి

కొల్లిపర, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి) : రిజిస్ట్రేషన్‌లో కొత్తగా తీసుకువచ్చిన మార్పులు వలన ప్రజలు అనేక ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని డాక్యుమెంట్ రైటర్లు అన్నారు. సర్టిఫైడ్ కాపీలు ఆన్‌లైన్‌లో తీసుకునేటప్పుడు ఆటోమేటిక్‌గా ప్రతి పేజీ డిజిటల్ సైన్‌తో ధ్రువీకరించబడేలా మార్పు జరగాలని లేకపోతే జిరాక్స్ కాపీకి ఫీజు చెల్లించి ఎస్ఆర్‌వో మంజూరు చేసిన ఆన్‌లైన్ సర్టిఫైడ్ కాపీకి తేడా తెలియడం లేదన్నారు. వృద్ధులకు గతంలో మాదిరిగానే తమ కుటుంబ సభ్యుల పేర పవర్ అటస్టేషన్ డాక్యుమెంట్ మాన్యుమల్‌గా చేసుకునే విధంగా ఏర్పాటు చేస్తే ప్రజలకు ఉపయోగపడుతుందని రిజిస్ట్రార్ ఆదినారాయణరెడ్డికి డాక్యుమెంట్ రైటర్లు శుక్రవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్యుమెంట్ రైటర్లు అవుతు బసవపున్నారెడ్డి, ఆరిమండ కోటిరెడ్డి, రమణ, జానికిరామ్, గంగాధర్, సుభానీ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి వీఆర్‌ఏలు ధర్నా

కొల్లిపర, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి) : వీఆర్‌ఏలకు జీతాలు పెంచాలని..ప్రమోషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవిన్యూ సహాయకుల సంఘం పిలుపు మేరకు ధర్నా నిర్వహించారు. వీఆర్‌ఏలకు పేస్కేల్ అమలు చేయాలని, నామినీలను వీఆర్‌ఏలుగా నియమించాలని, అర్హులైన వీఆర్‌ఏలకు ప్రమోషన్ కల్పించాలని, ప్రభుత్వం వీఆర్‌ఏలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌ఏల సంఘం నాయకులు కురగంటి సంగయ్య, కిరణ్‌కుమార్, జంగం ఫైయర్ పాల్, కె.సుధాకర్, ఎస్‌కే సుభానీ, తిరుపతమ్మ, జ్యోష్న పాల్గొన్నారు.

గాలి నాణ్యత పెరగాలంటే మొక్కలు పెంచాలి

చేబ్రోలు, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి) : ప్రతి నెల మూడో శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని ఈనెల గ్రీన్ ఆంధ్రప్రదేశ్ నేపథ్య అంశంతో నిర్వహించటం జరుగుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి టి.ఊహారాణి తెలిపారు. శనివారం పంచాయతీలో చేపట్టవలసిన కార్యక్రమాలపై కార్యదర్శులకు సూచనలు జారీ చేయడం జరిగిందన్నారు. గాలి నాణ్యత పెంచటంతోపాటు వాతావరణ మార్పులు ఎదుర్కోవటం, జీవనశైలిని పరిరక్షించుకోవడంలో చెట్లు ఉపకరిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు మండలస్థాయి అధికారులను నోడల్ అధికారులుగా నియమించటం జరిగిందని చెప్పారు.

బీచ్ వాలీబాల్ పోటీలకు వేజండ్ల క్రీడాకారిణిల ఎంపిక


క్రీడాకారిణిలతో వ్యాయామ ఉపాధ్యాయుడు

చేబ్రోలు, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి) : బాపట్ల జిల్లా ముత్తాయిపాలెం హైస్కూల్‌లో జరిగిన ఉమ్మడి గుంటూరు జిల్లా స్కూల్‌గేమ్స్ అండర్-17 బీచ్ వాలీబాల్ ఎంపికలలో గుంటూరు ప్రభుత్వ మహిళా కళాశాలలో ఇంటర్ చదువుతున్న వేజండ్ల విద్యార్థిని పఠాన్ షాహెద, తెనాలి ఎన్ఆర్ఐ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న మట్టుపల్లి సుమశ్రీ ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.గౌరేశ్వరీదేవి తెలిపారు. వీరు పదవ తరగతి వరకు వేజండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతూ వాలీబాల్ క్రీడలో తర్ఫీదు పొందారు. వీరికి శిక్షణ ఇచ్చిన పీఈటీ తిరుమలశెట్టి వెంకటేశ్వరరావును, పీడీ దాసరి విజయదుర్గని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, ఎస్ఎంసీ చైర్మన్ పఠాన్ రబియా, గ్రామ పెద్దలు అభినందించారు.

విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

చేబ్రోలు, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి) : చేబ్రోలు మండలం నారాకోడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈగల్ క్లబ్ ఆధ్వర్యంలో పొగాకు రహిత పాఠశాలల ఆవశ్యకత గురించి అవగాహన కొరకు శుక్రవారం నిర్వహించిన ర్యాలీని ప్రధానోపాధ్యాయుడు ఎం ఏడుకొండలు ప్రారంభించారు. ర్యాలీలో పాఠశాల ఉపాధ్యాయులు డివి శ్రీనివాస్, ఉమామహేశ్వరి, సురేంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

అతిథి అధ్యాపకుల నియామకానికి ఇంటర్వ్యూలు

చేబ్రోలు, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి) : చేబ్రోలులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హిస్టరీ, హిందీ, కామర్స్, కంప్యూటర్ సైన్స్ పోస్టులకు అతిథి అధ్యాపకులను నియమించుకొనుటకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.శ్రీదేవి తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఈనెల 24న జరుగు వాక్ ఇన్ ఇంటర్వ్యూలకు హాజరు కావాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

పొన్నూరు టౌన్, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి) : నిడుబ్రోలు సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతుల దృష్ట్యా శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ కోత విధిస్తున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు శుక్రవారం తెలిపారు.

● కొల్లిపర, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి) : కొల్లిపర మండలంలోని గ్రామాల్లో విద్యుత్ మరమ్మతులు నిమిత్తం శనివారం విద్యుత్‌ను నిలిపి వేస్తున్నట్లు ఏఈ ప్రదీప్‌కుమార్ తెలిపారు. శుక్రవారం స్థానిక సబ్‌స్టేషన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్‌ను నిలిపి వేయనున్నట్లు తెలియజేశారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని తెలిపారు.


కలెక్టరేట్‌లో తెనాలి సబ్ కలెక్టర్, డీఆర్‌వోతో సమావేశమైన కలెక్టర్ తమీమ్ అన్సారియా

భూములపై నివేదిక సమర్పించాలి : కలెక్టర్

గుంటూరు, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): మంగళగిరి నియోజకవర్గంలో భూములపై పూర్తి వివరాలతో నివేదిక సమర్పించాలని కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. ప్రతిపాదిత ప్రాజెక్టులు, కొత్త ప్రాజెక్టులకు అవకాశాలు ఉన్నాయని అందుకు ప్రభుత్వ, ప్రైవేటు, దేవదాయ, వక్ఫ్, ఆక్రమణలకు గురైన, అభ్యంతరాలు కలిగిన భూములపై నివేదిక అందజేయాలన్నారు. కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం సంబంధిత అధికారులతో కలెక్టర్ అన్సారియా సమీక్షించారు. టిడ్కో నిర్మిస్తున్న గృహాలు, టిడ్కోకు ఇంకా అవసరం మేరకు కేటాయింపునకు, సీఆర్‌డీఏకు ప్రతిపాదిత రైల్వే లైన్ వంటి అంశాలను విశ్లేషించాలని సూచించారు. మంగళగిరి రహదారి భూముల వివరాలను కూడా పొందుపరచాలని ఆమె ఆదేశించారు. సమావేశంలో తెనాలి సబ్ కలెక్టర్ సంజన సింహా, జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ఎస్‌కే ఖాజావలి, జిల్లా పంచాయతీ అధికారి బీవీ నాగ సాయి కుమార్, టిడ్కో పర్యవేక్షక ఇంజనీర్ ఉమా శంకరశాస్త్రి, మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ అధికారులు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

శ్రీవీరాంజనేయస్వామికి ఎస్పీ ప్రత్యేక పూజలు


వీరాంజనేయస్వామిని దర్శించుకున్న ఎస్పీ సతీష్‌కుమార్ దంపతులు

పొన్నూరు టౌన్, సెప్టెంబరు, 19 (ఆంధ్రజ్యోతి) : పొన్నూరు పట్టణంలో ఉన్న శ్రీవీరాంజనేయస్వామిని గుంటూరు జిల్లా నుంచి సత్యసాయి జిల్లాకు బదిలీపై వెళ్లిన ఎస్పీ సతీష్‌కుమార్ శుక్రవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన ఎస్పీ సతీష్‌కుమార్‌కు ఆలయ అధికారులు, అర్చక స్వాములు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. ఎస్పీ దంపతులు శ్రీవీరాంజనేయస్వామికి నిర్వహించిన నాగవల్లీ దళార్చన పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వేదపండితులు ఆశీర్వచనాలు అందజేసి తీర్థప్రసాదాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అర్బన్, రూరల్ పోలీసులు పాల్గొన్నారు.

సంపూర్ణ పౌష్టికాహారంతో వ్యాధుల నుంచి రక్షణ

పొన్నూరు టౌన్, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి) : సంపూర్ణ పౌష్టికాహారం స్వీకరించడం ద్వారా వ్యాధుల నుంచి రక్షణ పొందవచ్చునని ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సూపర్‌వైజర్ అరుణకుమారి అన్నారు. మండల పరిధిలోని చింతలపూడిలో శుక్రవారం 8వ రాష్ట్రీయ పోషణ మాహ్ కార్యక్రమం నిర్వహించారు. ఐసీడీఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో గ్రామంలో ర్యాలీ నిర్వహించి మానవహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పౌష్టికాహార ప్రాముఖ్యత గురించి వివరించారు. శిశువు, చిన్నపిల్లల సంరక్షణపై అవగాహన కల్పించారు. ఆహారపు అలవాట్ల ద్వారా పిల్లల సంరక్షణ, పౌష్టికాహారం అందించడం ద్వారా కలిగే లాభాలను తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే విద్య గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ అధికారులు నాగసుజాత, అంగన్‌వాడీ కార్యకర్తలు కె.సుజాత, కె.మాధవి, ఎం.రామలక్ష్మి, కె.వనితారాణి, హైమావతి, షేక్ షకీలా పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్యదర్శులకు, సిబ్బందికి శిక్షణ


కార్యదర్శులు, సిబ్బందితో మాట్లాడుతున్న ఊహారాణి

చేబ్రోలు, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి) : గ్రామ పంచాయతీ కార్యదర్శులకు, సిబ్బందికి మండల పరిషత్ కార్యాలయంలో రెండు రోజుల శిక్షణా కార్యక్రమం ప్రారంభమైంది. కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి టి.ఊహారాణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఊహారాణి మాట్లాడుతూ గ్రామంలో సొంత మూల ఆదాయం అభివృద్ధి చేసుకునే సామర్థ్యం గురించి ఈ శిక్షణ ద్వారా మరింత అవగాహన పెంచుకోవాలన్నారు. గ్రామ వార్షిక కార్యాచరణ ప్రణాళికల కోసం సొంత వనరులు ఉపయోగించుకునే సామర్థ్యాన్ని పెంపొందించడంలో భాగంగా రాష్ట్ర గ్రామ స్వరాజ్ అభియాన్ 2025-26 క్రింద రెండు రోజుల శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయటం జరిగిందని అన్నారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా పంచాయతీరాజ్ వనరుల కేంద్రం సూచన ప్రకారం శుక్ర, శనివారం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో ఎం.రవిశంకర్, మండల స్వచ్ఛభారత్ మిషన్ కోఆర్డినేటర్ జి.ప్రసాద్, మాస్టర్ ట్రైనర్స్ టీ సాయి శ్రీనివాస్, వి.సృజన, పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

సొంత ఆదాయ వనరులతో గ్రామలాభివృద్ధి : ఎంపీపీ



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీపీ పద్మావతి

కొల్లిపర, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి) : సొంత ఆదాయ వనరులతో గ్రామాలను అభివృద్ధి చేసుకోవచ్చు అని ఎంపీపీ భీమవరపు పద్మావతి అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రజాప్రతినిధులకు, పంచాయతీ కార్యదర్శులకు సొంత ఆదాయ వనరులు అనే అంశంపై జరిగిన శిక్షణా కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమానికి డిప్యూటీ ఎంపీడీవో భార్గవ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి కట్టుగా పని చేస్తే గ్రామాలు మరింత అభివృద్ధి చెందటానికి అవకాశం ఉందన్నారు. ఎంపీడీవో విజయలక్ష్మి మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లో సొంత ఆదాయ వనరులైన పన్నులు, ఇతర మార్గాల ద్వారా ఆదాయాన్ని సమకూర్చుకోవడంలో పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ అవుతు సాంబిరెడ్డి, పరిపాలనాధికారి ప్రతాప్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసమూర్తి పాల్గొన్నారు.

పేదలకు వైద్య విద్య దూరం చేయవద్దు

తెనాలి అర్బన్, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి) : పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేయవద్దని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ఐక్యవేదిక ప్రతినిధి కె.అబ్రహంలింకన్ డిమాండ్ చేశారు. రైల్వే స్టేషన్ సెంటర్‌లో శుక్రవారం వైద్య కళాశాలలను పీపీపీ పద్ధతిలో నిర్వహించిన విధానం రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దేవానంద్, శంకరరావు, అశోక్, యశ్వంత్, దుబాయ్‌బాబు, రామరాజు, కిరణ్, గోపి, అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మృతురాలికి టీడీపీ నేతల నివాళి

పొన్నూరు టౌన్, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి) : తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ బండ్లమూడి బాబురావు సోదరి గొల్ల రామకోటమ్మ శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. రామకోటమ్మ మృతి సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే, సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్రకుమార్ ఆమె కుటుంబ సభ్యులను, సోదరుడు బాబురావును ఫోన్లో పరామర్శించారు. ఏఎంసీ మాజీ చైర్మన్ మాదల వెంకటేశ్వరరావు, టీడీపీ పార్లమెంట్ రైతు విభాగం ప్రధాన కార్యదర్శి బొర్రు రామారావు, చలంశెట్టి సీతారామయ్యలు రామకోటమ్మ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రామకోటమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు.